
దిశ దశట

వాస్తు పద్య పంచశతి




రసవిహారి

కెయాంతి.పాని

దిశ దశట

వాస్తు పద్య పంచశతి



రసవిహారి

కెయాంతి.హని

నాదు పద్యమందు లేదు కష్టము మీకు
భాషవల్ల అసలు భయములేదు
అర్థమగుచు నుండు అప్పుడప్పుడె మీకు
ఇంక చదువవచ్చు శంకలేక

- కావ్యకర్త

దిశ దశలు

(వాస్తు పద్యకావ్యం)

రచన

రస విహారి

కెయండి హెన్రీ

ప్రథమ ముద్రణ ఏప్రిల్ 2002
ప్రతులు 1000

ప్రతులకు
శ్రీమతి కె బి సుదక్షిణా దేవి
17/390/2-2-1-6
నెహ్రూనగర్
మదనపల్లె 517 325
చిత్తూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్
ఫోను (08571) 30440

ప్రచురణ
అల పబ్లిషర్స్
మదనపల్లె – 517 325

ముద్రణ
...హైదరాబాదు
...raphics

సృష్టి కర్తకు

సర్వ సృష్టి చేసి సర్వుల పోషించి
అను దినమ్ము నాకు అభయ మిచ్చి
సర్వకాలమందు సంతరించెడి వాడు
అందుకొనగ జేతు వందనములు

కావ్య కర్త

ఈ కావ్యం తిరుమల తిరుపతి దేవస్థానా
వారి ఆర్థిక సహాయంతో ముద్రింపబడిన

కృతజ్ఞతాంజలి

టిటిడి ఈవొగాను మేటిసేవలుచేయు
భవ్యదివ్య దైవభక్తి భావ
తృష్ణమూర్తు లైన **కృష్ణయ్యగారికి**
పొందుగాను సేతు వందనములు

ప్రియతములు టిటిడి పిఆర్‌వోగారలు
మనసు బాసుగారు మన **సుభాసు**
కలము చేసనట్టి ఫలము కొరకు నేను
పొందుగాను సేతు వందనములు

సప్తగిరికి టిటిడి సంపాదకుండుగా
సేవి నాకు మంచి స్నేహితుండు
యశము గాంచినట్టి **యస్ రామమూర్తి**కి
పొందుగాను సేతు వందనములు

తిరుమల తిరుపతుల దేవ స్థానము వారు
ఆర్థికముగ సాయమంద జేసి
ముద్రణమ్ము నాకు భద్రమ్ము చేసిరి
వారి కివియె నాదు వందనములు

తిరుమల తిరుపతుల దేవస్థానమువారు
గ్రంథ ముద్రణమ్ము కారణమున
ఇచ్చినట్టి ధనము ఖచ్చితమ్ముగ నేను
వాస్తు బుక్కు కొరకు వాడినాను

కెయండి హెన్రీ

అంకితం

కమ్మనైనవాడు కాళంకి వంశాన
నాకు బిడ్డనిచ్చినట్టి కే వి
రమణ గార్కి అత్త రత్నావతమ్మకు
అంకితమ్ము చేతు అక్షరాల

మీ అల్లుడు
కెయండి హెన్రీ

గురు స్తుతి

వెలయగాను నాకు వేమన్న పోతన్న
జాషువాలు కవిత జగతిలోన
పద్యమల్లు విద్య పంచిపెట్టిన వారు
వారి కిడుదు నాదు వందనములు

బట్ట విడిచి గుట్టు రట్టు చేసిన వాడు
ఆట వెలది తోడ ఆడినాడు
పాడి లోని వాడి - వాడి పాడిన వాడు
వేమనార్యు నతని వేడుకొందు

రాజు ప్రాపకాల మోజులో పడకుండ
పద్యమల్లి నట్టి సేద్యగాడు
సహజకవి వరుండు సద్గురు పోతన
అందు కొనగ చేతు వందనములు

కుంటి నడక గాదు గుర్రమ్ము దౌడుతో
పద్యకవిత కదన పరుగు లెత్తు
మనసు తెలుపువాడు మద్గురు జాషువా
వారి కిడుదు నాదు వందనములు

ఆది మునుల నుండి అందిన శాస్త్రమ్ము
అభ్యసింప నదియె లభ్యమగును
వరుస తప్పకుండ వాస్తుకారుల కెల్ల
వాస్తు కవిగ సేతు వందనములు

ముందుమాట


ఆదిలో ఆదిమానవునికి కూడా
గూడు అవసరం కల్గింది తిండి
వేటాడిన తర్వాత విశ్రాంతి అవసరం
గనుక గూడు అవసరత ఏర్పడింది
ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన గుహను
గృహంగా చేసుకున్నాడు కానీ క్రూర
మృగాలు కూడా వాసం కోసం గుహలు
చేరుకోనేప్పటికి వాటి బారినుండి
తప్పించుకునేందుకై వారో సురక్షితమైన
స్థలాన్ని వెదుక్కోవలసివచ్చింది తాను
వేటాడినంత కాలం రాతి గుహల్లోను చెట్ల
తొర్రల్లోను తలదాచు కున్న వాడు పక్షుల్ని
గమనించాడు గిజిగాని గూడులాంటి
పక్షి నిర్మితములైన గూళ్లను చూచి
చెట్లను యెక్కి చెట్ల పైన కొమ్మలతోనే
గూళ్ల లాంటివి నిర్మించుకున్నాడు
ఆపైన విధానం మారింది వేటవదలి
ఆవులు గొర్రెలు గుత్తాలని పెంచుకుని
వాటి మాంసాన్ని తిండికై వాటి చర్మాలతో
గుడారాలు వేసుకున్నాడు తిన్నగా
సంచార జీవనానికై అలవాటు పడి
ఈలాంటి గుడారాలని తమతోబాటు
తీసుకుని పోయేవాడు అటుపైని

సంచార జీవనం వదలి నదీ తీరాల్లో చేరి వ్యవసాయం అలవాటు చేసుకున్నాడు పశుపెంపకంతో సహా చెట్ల కొమ్మల్తో కుటీరాల్ని నిర్మించుకున్నాడు స్థిర మైన నివాసానికి ఉపయోగకరంగా చెక్కల్తో గృహాన్ని నిర్మించుకున్నాడు ఇలా గుహ నుండి గృహం వరకు వివిధ దశల్లో నిర్మాణ విధానాల్ని క్రోడీకరించి కుటీరాలని వదలి కుడ్యాలతో గృహాల్ని నిర్మించుకోవడం నేర్చుకొన్నాడు ఇలాంటి గృహ నిర్మాణ శాస్త్రమే వాస్తుశాస్త్రమై వాస్తు కళగా 64 కళల్లో ఒకటిగా చేర్చబడింది

ప్రతి శాస్త్రానికి మూలం మానదేహం దేహ నిర్మాణం ఆధారంగా ఈ వాస్తు శాస్త్రం కూడా ఆదిలో ఆలయ వాస్తుగా ఆవిర్భవించింది ఆలయవాస్తులో ఐదు భాగాలున్నాయి 1 ఖపురి 2 మస్తకం 3 గండి 4 జంఘా 5 పాఖాగ అనునవి

1	ఖపురి	కపాలం
2	మస్తకం	శిరస్సు, తల
3	గండి	మొండెము
4	జంఘా	మోకాలు
5	పాఖాగ	పాదము

ఇలా ఆలయవాస్తు మానవ దేహం గుండా ఆవిర్భవించి నందుకే శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు కూడా మానవ దేహాన్ని దేవాలయంగా సంకీర్తన చేశాడు భారతీయ వాస్తు శాస్త్రాన్ని పదునెనిమిది మంది మహర్షులు నిర్వచించారని మత్స్యపురాణంలో వుంది వాస్తుశాస్త్రోప దేశకుల్లో ప్రథములైన భృగుమహర్షి రచించిన సంహిత అనే గ్రంథమందు కాశ్యప శిల్పాన్ని గూర్చి ప్రసక్తి వుండటం వల్ల కాశ్యప శిల్పం అనేది ప్రథమ భారతీయ వాస్తు శాస్త్రమని అంటారు వాస్తుచరిత్రకారులు వాస్తు శాస్త్రజ్ఞులు



ప్రాచీన వాస్తు శాస్త్రం ఆలయాలకు
రాజప్రాసాదులకే పరిమితమైంది
హిందూ దేవాలయాలకు మొట్టమొదట
పునాది వేసిన వారు దాక్షిణాత్యులే
అందునా ఆంధ్రులు ఆద్యులు కనుకనే
ఆరాధ్యులు ఈ విషయంగా

పంచభూతాత్మకమైన ప్రకృతికి
పంచభూత బంధితమైన దేహానికి ఓ
అనుబంధాన్ని సంధించి, మానవ జీవితాన్ని
సుఖప్రదంగా సాగించటానికి పుట్టిన
ప్రాచీన వాస్తు శాస్త్రాన్ని నేటి మానవుని
నివాస అవసరాలని తీర్చేందుకు ప్రాచీన
వాస్తును నేటిగృహ వాస్తుగా ఆయా
దేశప్రదేశాలనిబట్టి వాతావరణ స్థితుల
బట్టి సంస్కృతుల బట్టి ప్రజల జీవన
విధానాలని బట్టి వాస్తుశాస్త్ర నిర్ణయాలు
నిర్వచింపబడుతూ వుంటాయి ఆధునిక
వాస్తు శాస్త్రంలో

సర్వేజన స్సుఖినో భవంతు

కావ్యకర్త

నే నెందుకు వ్రాశాను

శాస్త్ర మర్మమెల్ల సామాన్యునికి కూడ
తెలియవలెను కాన తెలియు నట్లు
తెలియ చెప్పినాను తేట తెలుగులోన
రసిక వన మయూరి రసవిహారి

చదువుకున్న చదువు సార్థక మగునట్లు
పక్కనున్న వాని చక్క చేయ
వాస్తు వ్రాసినాను వాడుక భాషలో
రసిక వన మయూరి రసవిహారి

పంచ శతిగ వాస్తు పద్యాలు వ్రాసితి
పలుకు పద్యమందు కులుకు నొందు
పలుకు కులుకు రెండు చిలుక రించితి మెండు
రసిక వన మయూరి రసవిహారి

విషయమెంత బాగ విశదీకరించినా
నమ్మకమ్ము లేక నాటు కొనదు
నాటుకున్న పిదప లోటేల కల్గును
రసిక వన మయూరి రసవిహారి

కఠినపదము లేక పరనమ్ము సులభమ్మై
వీను లలరునట్లు వీలుగాను
పదము లల్లి నేను పద్యాలు వ్రాసితి
రసిక వన మయూరి రసవిహారి

రసవిహారీ !

పాతయన్నదాని రోతగా చూడకు
కొత్త యనగ వింత కొలుపు నంత
నేటి కొత్త రేపు నెరయంగ పాతనౌ
రసిక వన మయూరి రసవిహారి

పాత శాస్త్రమంచు పక్కన నెట్టకు
పట్టుబడిన చదువు పాత పడదు
చదువు పాతగాదు చదువరి పాతనౌ
రసిక వన మయూరి రసవిహారి

పూర్వు లన్నమాట పుట్ట తేనెగ నుండు
పెద్దలన్నమాట సద్దిమూట
నేటి తరము మాట నేతిబొట్టుగ నుండు
రసిక వన మయూరి రసవిహారి

నేడు రేపులోన నిన్నగా మారును
నిన్న లోన రేపు నేడు గాదె
నిన్న నేడు రేపు లెన్నంగ సాధ్యమా ?
రసిక వన మయూరి రసవిహారి

కాలమన్నదాని ఖండించగా లేము
ఆగకుండ నదియె సాగు చుండు
సాగు చున్న దాని సంధింప సాధ్యమా ?
రసిక వన మయూరి రసవిహారి

రసవిహారీ!

వ్రాసినట్టి దాని వరుసగా పఠియింప
పాటవమ్ములోని ఫలము తెలియు
ఫలము తెలియు పిదప పాటింప వలయును
రసిక వన మయూరి రసవిహారి

వాస్తు సూత్రములను వరుసగా పాటించి
ఇల్లు కట్ట నదియె హితము గూర్చు
హితము చేయు దాని మతముగా భావించు
రసిక వన మయూరి రసవిహారి

అంతులేని శాస్త్ర మభ్యసింపగ జాల
రెవ్వరైన యిలను ఇదియె నిజము
తెలుసుకున్న దెంత తెలియరాని దదంత
రసిక వన మయూరి రసవిహారి

పంచ శతిగ వాస్తు పద్యాలు వ్రాసితి
పలుకు పద్యమందు కులుకు నొందు
పలుకు కులుకు రెండు చిలుక లంచితి మెందు
రసిక వన మయూరి రసవిహారి

అన్ని శాస్త్రములకు అమ్మవంటిది వాస్తు
అనుచు తెలిపినారు ఆర్యులపుడు
అట్టిశాస్త్ర మెపుడు వట్టిదై పోవునా ?
తెలిసి కొనగవలయు తేట పడగ

ఇందులోని విందు

ఇందులోని విందు

ఇందులోని విందు

కళ సముద్ర మైతే

ప్రయత్నాలు అలల వంటివి

దిశ దశలు

పద్యదావ్యం

ప్రారంభం

శాస్త్ర మనగ

హృదయమందు రసము ఉదయి
ఐదు అవయవాల అదను బట
మెదడు రూపు నివ్వ మొదలు పె
భావమగుచు నదియె బయట

బయట పడును ముఖపు భంగిమ
ఆరకుండలేక ఉంచలేక
అవయవాల నిట్టె ఆడించు చు
కడకు నదియె మారి కార్యము

కార్య రూపముగను కడ దేరు
ఒక్కసారి గాక పెక్కు సార్లు
ఆచరింప నదియె అనుభవమ్ము
అటుల కల్గు చుండు అనుభవ

అనుభవాన్ని జనులు అవలంబనను
చూడ చూడ నదియె సూత్రమ
సూత్రమైన దాని సూటిగా
సూత్రమైన దెల్ల శాస్త్ర మగు

శాస్త్రమైన దెల్ల శాసనమ్ముగ
...లు తెలిగి మనల నడుపు
...ని మనము అనుసరిం
... గతుల బతుకు సాగ గల

వాస్తు శాస్త్రమనగ

అంత మనకు చుట్టు అంతు బట్టని గుట్టు
గుట్టు మధ్య లోనె గూడు కలదు
గుట్టు గూళ్ల మధ్య గురుతైన వంతెన
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

పంచభూత శక్తి ప్రసరించు చుండును
దేహమందు మరియు గేహమందు
దేహ గేహములకు స్నేహంబు కల్పించు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

వాస్తు శాస్త్ర మెపుడు వాటమ్ముగా యింట
యూతదీస పంచ భూతములను
సహజ రీతి యింట సంచరింపగ జేయు
వాస్తు వమ్ము కాదు వాస్తవమ్ము

వాస్తు విద్య లోని వాస్తు సూత్రమ్ములు
మింట నున్న శక్తి ఇంట జేర్చు
చేర్చు నట్టి విద్య నేర్చు కోవలయును
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

వాస్తు శాస్త్ర మనగ వాస్తవమ్ముగ యింట
తెలియ బడని గుట్టు తెలియునట్లు
తేల్చి చెప్ప వింత తెలియాలి మనకంత
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

శాస్త్రం - పంచ భూతాలు

శాస్త్ర మెపుడు మనకు సాక్ష్యమ్ముగానిల్చు
సొమ్ము చేయ నొకరి సొత్తుగాదు
ఆకసమ్ము నెవరు ఆక్రమింపగ నౌను
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

శాస్త్ర మెపుడు మనల శాసించు నదిగాని
ఒకరి చేతి లోన ఉండలేదు
చెరువులోని నీరు చేతిలో పట్టునా ?
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

శాస్త్ర మొకరి చేత శాసింప బడబోదు
ఒకరి పంచలోన ఒదగ బోదు
చేత గాలి పట్ట చేతికి సాధ్యమా ?
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

శాస్త్ర మనగ మనకు ఆశ్రయమ్ముగ నిల్చి
అభయమిచ్చు చుండు అవని వలెను
చెండులాగ పట్ట చేతికి సాధ్యమా ?
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

శాస్త్ర మనగ మనకు సాయమ్ము చేసేది
ఎగ్గు సేయ మనల బుగ్గి సేయు
చేత అగ్గి పట్ట చేతులు కాలవా ?
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

పంచ భూతాలు

ఐదు శక్తు లనగ అంతమ్ము లేకుండ
అలము కొన్న జాగ ఆకసమ్ము
భూమి నీరు గాలి బుగ్గి చేసెడి అగ్గి
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఐదు సరిగ లేక అల్లాడి పోతాము
ఐదు యింటి లోన ఐక్యపరచు
ఐదు పొందు యిల్లు ఐశ్వర్యవంతమ్ము
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

పంచ భూత మహిమ పంచు ప్రపంచము
పంచ శక్తులన్ని పంచ జేరు
పంచ చేరుదాని పెంచుకో వలయును
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

మానవునికి గల్గు మనవునికి వలన
ఫలమటంచు పల్కు పంచ శక్తి
శక్తి నెపుడు యింట భక్తిగా చేర్చాలి
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఐదు లోన బుట్టి ఐదులో పెరుగుచూ
ఐదు సందులోన ఖైదు నీవు
ఐదు వీడు నాడు అడ్డుకోలేమయా
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఆకాశం

ఆకసమ్ము అనగ అంతకంతకు కంత
కంత చెంత నున్న వింత గుంత
గుంత లోని జాగ సంతరించును బాగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఆకసమ్ము లోన అంతయూ శూన్యమే
శూన్యమంత శక్తి చుట్టు కొనెను
శక్తి శూన్యమందు శబ్దమ్ముగా మారె
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

శూన్యమనగ నేమి చూపు కందని చోటు
శూన్యముంచ యింట చోటు కల్గు
చోటు వుండు యింట చేటేల కల్గును ?
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇం[illegible]న శబ్ద మిమడంగ వలయును
శబ్దమున్న యింట శక్తి వుండు
శక్తి లేని యింట భుక్తి జరుగకుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఆకసమ్ము ఇంట అమరించ వలెనన్న
వలయు జాగ యింట వదల వలయు
జాగ లేని యిల్లు రోగాల పుట్టిల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

భూమి

కసమ్ము లోన ఏకమ్ముగ తిరుగు
ళ్లు గాలి నుండి నేల బుట్టి
ల తత్వమెరిగి నేర్పుగా జీవించు
స్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రగ లేని వాడు తిప్పలు పడుచుండు
దురుగుంటె పనులు కుదరబోవు
ల నియమ మెఱిగి నేర్పుగా తిరుగాడు
స్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నకు చుట్టు తాను తారాడి ఫలమేమి
ర్చు వాని చుట్టు తిరుగ వలయు
వని చుట్టి అవని రయముగా రంజిల్లె
స్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రుగునట్టి భూమి తిప్పలు లేకుండ
ల మీద నిన్ను నిలువ బెట్టు
లువ బెట్టుదాని విలువను తెలుసుకో
స్తు వమ్ముగాదు వాస్తవమ్ము

న్ను లోన బుట్టి మన్నులో పెరుగుతూ
న్ను చేరి పిదప మిన్ను చేరు
న్ను తెలియకున్న మిన్ననే మెరుగును
స్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నీళ్లు

నీళ్లు ఏడ బుట్టె నింగిలో పుట్టెను
అగ్గి ఏడ బుట్టె అవని బుట్టె
అగ్గి నీళ్లమధ్య అల్లాడె జనమంత
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నీళ్ల లోన మొదట నీరాకు పుట్టెను
ఆకు నుండి జీవి అవతరించె
అవతరించుదాని కంతమ్ము ఏదయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్గి నీళ్ల మధ్య అవతరించునుగాని
నీళ్లు అగ్గి మధ్య నిలువలేదు
అగ్గి నీళ్ల మధ్య అనుబంధమిట్లుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నీరు వున్నచోట నిగిడి జీవులు పుట్టు
నీరు లేని వూరు నెగడ బోదు
నీటి చోటు వెతుకు నింపాదిగా బతుకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అలవిగాని చోట ఆవిరై పోవును
గడ్డు చోటు లందు గడ్డకట్టు
నీటి గుణము తెలిసి నేర్పుగా జీవించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్ని

మింట నుండి పెద్ద మంట పుట్టుచు నుండు
మంట చేత కడుపు మంటలారు
మింట నున్న మంట యింట నుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్ని లోన పుట్టె అన్ని గాలులు కూడి
గాలి లేక అగ్ని కూలి పోవు
అగ్ని గాలి నెపుడు తగ్గిపోనీయకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్ని లేని బతుకు అంతకంతకు నుగ్గు
అగ్ని లేని వాడు ఆరిపోవు
అగ్ని వున్న వాడు అన్నిటా నెగ్గురా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్ని చేత చుట్ట లంటించు కోవచ్చు
అగ్ని వలన కొంప లంటుకొనును
అగ్ని సరిగ పట్టు అన్నింటి కది మెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్ని వలన జరుగు అన్ని కార్యమ్ములు
ఆది నుంచి మనకు అగ్ని తోడు
అగ్గిలోనె మనకు ఆది అంతములుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గాలి

అగ్గి లోన బుట్టి ఆపకుండగ వీచి
ప్రాణి కోటి కెల్ల ప్రాణ మిచ్చు
ముట్టు దాని నెపుడు మట్టమ్ము సేయకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఆయువాయువంచు ఆయాసపడనేల
వాయువందె నీకు ఆయు వుండు
వాయు వునికి నీవు వైనంబుగా పట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కంటబడదు గాని కాపాడు ప్రాణమ్ము
వీచగలదు యింట వీలు చేయ
మింట తిరుగుదాని యింటికి రప్పించు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

రూప మేమిలేదు కాపాడు దానికి
తాను వచి మనల తాకుచుండు
తాక నట్టి యిల్లు తంటాలు పడుచుండు
వ స్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉనికి వలయు నన్న ఊపిరాడ వలెను
ఇకు కూడ నంతె ఒళ్లు వలెను
గాలి కన్న గొప్ప గాలించినా లేదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట పంచభూత స్థానం

ఆకసమ్ము యింట అగుపించవలయును
తూర్పు ఉత్తరాలు కూర్పు దిక్కు
ఆకసమ్ము కట్టి అవకాశమివ్వాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్గిసెయ్యమొందు ఆగ్నేయమందున
ఉండ వలెను అగ్గి మండ వలెను
పొందు లేకపోతె విందులే వుండవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటిలోన నీరు ఈశాన్య మందున
పుట్ట వలెను నీరు పెట్టవలెను
నీరు ఇంటి కెపుడు నిండైన సంపద
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాయువునికి యింట వాయవ్యమందున
వీలు చేయవలెను వీచగలదు
అట్టి గాలి యింట గట్టి ప్రాణాలిచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నేలపైన యిల్లు నేర్పుగా కట్టాలి
నేలగుణము నింటి నేలవలయు
నేల విడిచి సాము చేయంగ నేలయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రవి - భువి

రవికి భువికి మధ్య రాజిల్లు బంధమే
భువిని వాస యోగ్య భూమిగాను
తీర్చె ననెడి నిజము తెలుసు వాస్తులో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు తెలియ జెప్పె వరుసగా భూమిపై
సూర్యు డిట్టి చేయు కార్యములను
సూర్య కాంతి వాస్తు సూత్రాల నమరించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు పురుషుడంచు వాస్తు శాస్త్రములోన
శయన దశన నుండి సంచరించు
సర్వ భూతములకు సాక్షిగా కొలుతురు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అన్ని శాస్త్రములకు అర్కుడే మూలము
వేయి కిరణములతొ వేడి నిచ్చి
మంచు వర్ష మిచ్చి మంచి చేసెడి వాడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రవికి భువికి మధ్య రంజిల్లు బంధము
వాస్తు శాస్త్ర మంచు వాసి కెక్కె
ఎన్నుకొనగ నదియె అన్నిటా శుభమిచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇల్లు - ఒళ్లు

మనము వున్న యిల్లు మానవ దేహమ్ము
అనుచు చెప్పినారు ఆర్యులపుడు
ఒళ్ళు తెలిసి నట్లు ఇల్లనే తెలియాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూతి తీరు యింటి ముఖముగా వుండంగ
డొక్కలెపుడు యింటి పక్కలగును
ముడ్డి భాగమింటి దొడ్డిగా నుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తలను పోల్చి ఇంటి తలవాకిలన్నారు
ముడ్డి పోల్చినారు దొడ్డితలుపు
ఇంటినడక బట్టి ఇంటనడతలుండు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఒళ్లు చూసినట్లు ఇల్లును చూడాలి
ఒళ్లు బతికి నట్టె ఇల్లు బతుకు
ఇల్లు బతుకకున్న ఒళ్లు చితికిపోవు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఇంటికుండు నటుల ఒంటికి సూత్రమ్ము
ఒళ్లు ఇల్లు చూడ ఒక్కటౌను
ఒళ్లు చూసినట్లు ఇల్లును చూచుకో
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తావు - తెన్ను


తెన్ను నెరుగకుండ తన్ను గానగ లేడు
తన్ను గాన కున్న తెన్ను లేదు
తన్ను తెలియు తెన్ను తనలోన కలదయా
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తిరుగులేని చోట తిరిగితే తప్పేమి
తరుగులున్న చోట తిరుగరాదు
తావు తత్త్వ మెరిగి తారాడ వలెనయా
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తావు వుండవలయు తానుండ వలెనన్న
తావు సరిగలేక తాను లేడు
తావు తెలియకున్న తానుండ లేడయా
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తావులేని యెడల తత్త్వమ్ము దొరకదు
తత్త్వ మబ్బకున్న తానులేడు
తనదు తావు తనకు తత్త్వమ్ము తెలుపును
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

మన్నులోన బుట్టి మన్నులో పెరుగుతూ
మన్ను చేరి పిదప మిన్ను చేరు
మన్ను తెలియకున్న మిన్నునే మెఱుగును
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము



దిక్కులు	ఎదిక్కులు- భాగాలు
1 తూర్పు	1 తూర్పుఈశాన్యం
2 పశ్చిమం	2 ఉత్తర–ఈశాన్యం
3 ఉత్తరం	3 తూర్పు ఆగ్నేయం
4 దక్షిణం	4 దక్షిణ ఆగ్నేయం
విదిక్కులు	5 ఉత్తర వాయవ్యం
1 ఈశాన్య	6 పశ్చిమ వాయవ్యం
2 ఆగ్నేయం	7 పశ్చిమ నైరృతి
3 వాయవ్యం	8 దక్షిణ నైరృతి
4 నైరృతి	

దిక్కులు

గుండ్రమైన భువికి గుఱుతైన దిక్కులు
ఎందుగాని లేవు ఎంచిచూడ
రవినిబట్టి దిశలు భువిలోన కల్గెను
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

మొట్టమొదట వెలుగు మొదలు పెట్టిన చోటు
తూర్పు యంచు బుధులు కూర్చినారు
తూర్పు దిక్కు ఎపుడు మార్పు లేకుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దాని వెనుక నున్న దాగివుండిన చోటు
పశ్చిమమ్ము యంచు పలికినారు
పశ్చిమమ్మునుండి పరుగులెత్తును భూమి
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తూర్పు కెడమ పక్క తూగాడు దిక్కుకు
ఉత్తరమ్ము యంచు ఉంచినారు
ఉత్తరముకు పారు ఉద్భవించెడి శక్తి
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తూరుపు కుడి పక్క తొంగిచూచెడి దిక్కు
దక్షిణమ్ము యంచు తలచినారు
దక్షిణమ్ము నుండి తరలిపోవును శక్తి
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

దిక్కులు

తూర్పు ఉత్తరాలు కూర్పుగా నేర్పడి
అవని దైవముండు నట్టిమూల
ఇలను పిలచినారు ఈశాన్యమంచును
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తూర్పు దక్షిణాలు కూర్పైన మూలలో
అగ్గి పుట్టు చుండు అధికరించి
అట్టిమూల నెపుడు ఆగ్నేయ మందురు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఉత్తర పడమరలు ఉనికిగావున్నట్టి
మూలలోన గాలి పాలనమ్ము
వాస్తు శాస్త్రమందు వాయవ్యమందురు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ముతోడ పరగదక్షిణ దిక్కు
జోడు కట్టినట్టి చోటు నెపుడు
నైజ తత్త్వ మెరిగి నైరృతి అనినారు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

దిక్కు తెలిసికొన్న దిగులేమి వుండదు
దిక్కు తెలియకున్న చిక్కు కల్గు
చిక్కులున్నయింట చిక్కునా సౌఖ్యమ్ము
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

దిక్కుల ఫలితాలు

తూర్పు దిక్కులోన కూర్చైన ఫలితాలు
పొంతమొందు పురుష సంతుపైన
తూర్పు దిక్కు నెపుడు నేర్పుగా వుంచాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నీరు భూమి తోడ నేర్పుగా తిరుగాడి
తూర్పు ఉత్తరాల కూర్పు కలిగె
ఇట్టి మూల లోన పుట్టును పను లెల్ల
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట నీటి కెపుడు ఈశాన్యమే చోటు
గంగ అచ్చట తిరుగంగ వలయు
గంగ పారు చోట బెంగలే వుండవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన ఫలము మొత్తమ్ము స్త్రీలపై
మరియు సిరులపైన కురియుచుండు
ఉత్తరమ్ము ఎపుడు ఎత్తుగా నుంచకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు రీత్యచూడ వాయవ్య దిశజూపు
ఫలము లింట నుండు పడతిపైన
ముమ్మరించుచుండు మూడవ సంతుపై
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దిక్కుల ఫలితాలు

పశ్చిమాన ఫలము నిశ్చయమ్ముగ నింట
సంభవించు పురుష సంతుపైన
పశ్చిమమ్ము నెపుడు పల్లమ్ము సేయకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము !

ఇంటి పెద్ద పైన యిల్లాలి పైనను
పెద్ద కొడుకు పైన పెత్తనమ్ము
నైజ మొప్ప సేయు నైరృతి ఫలితాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము !

దక్షిణమ్ముకున్న లక్షణా లన్నియు
ఫలము చూపుచుండు పడతిపైన
దక్షిణాన ఎత్తు తగ్గించ బోవద్దు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమలు జరుగుచుండు ఆగ్నేయ ఫలితాలు
పంతగించి యింటి పడతిపైన
ఉండగలవు మరియు రెండవ సంతుపై
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దిక్కు గుణము తెలియ దిగులేమి వుండదు
దిక్కు సరిగ వున్న దక్కు గుణము
దిక్కు తెలియనింట దిక్కులేకుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

విదిక్కులు

ఈశు స్థలము నందు ఇరుభాగములు సేయ
తూర్పు దిక్కు చేరు తూర్పు సగము
ఇంపుగాను తూర్పు ఈశాన్యమందురు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఈశు స్థలము నందు ఇంకొక భాగము
ఉత్తరమ్మునున్న ఉనికి బట్టి
ఇట్టి సగము ఉత్తరీశాన్యమందురు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఇటుల అగ్గి మూల ఇరుభాగములు సేయ
తూర్పు దిక్కు తట్టు కూర్చబడిన
అట్టి సగము తూర్పు ఆగ్నేయమందురు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఇట్టి అగ్గి మూల ఇంకొక భాగము
దక్షిణమ్ము దిక్కు తనరు నట్టి
తావు బరగు చుండు దక్షిణాగ్నేయము
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఇటుల వాయు మూల ఇరుభాగములు సేయ
ఉత్తరాన నున్న ఉనికి బట్టి
ఉన్న తావు బరగు ఉత్తర మారుతి
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

విదిక్కులు

ఇట్టి వాయు దిక్కు ఇంకొక భాగము
పశ్చిమమ్ము దిక్కు పరగు సగము
నిశ్చయింపబడియె పశ్చిమ మారుతి
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఇటుల నిరుతి మూల ఇరుభాగములు సేయ
పశ్చిమమ్ము దిక్కు పరగు సగము
నిశ్చయింపబడియె పశ్చిమ నైరృతి
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఇట్టి నిరుతి దిక్కు ఇంకొక భాగము
దక్షిణమ్ము దిక్కు తనరు నట్టి
తావు బరగు చుండు దక్షిణ నైరృతి
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

నాల్గు దిక్కులందు నాటిన మూలలు
అవియు చేర సంఖ్య అష్టమయ్యె
అష్ట దిక్కులిటుల అమరెను వాస్తులో
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

మరియు దిక్కులన్ని మరిరెండు భాగాలు
చేయబడగ నవియె చేరు కొనుచు
పరగ వాస్తు రీత్య పదహారుయయ్యె
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

దిక్కు స్థలాలు - ఫలాలు

స్థలము చూపు దిక్కు సమముగా నాలుగు
దిక్కులందు వున్న దీటు స్థలము
దిక్కు సరిగ వున్న దిక్కులే వుండవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము ।

ఇల్లు కట్టు స్థలము ఇంపొదిగా తూర్పు
దిక్కు తిరిగివున్న దక్కు శుభము
పశ్చిమమ్ము కూడ పట్టించు భాగ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇల్లు కట్టు స్థలము ఈశాన్య దిక్కుకు
తిరిగి వున్న సిరులు పెరుగగలవు
నిఋతి వైపుకున్న నింపు భయములింట
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము వైపు ఉనికిగా తిరిగిన
ఇచ్చు సిరులు యింట హెచ్చుగాను
దక్షిణమ్ముకూడ దక్కించు విజయాలు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

వాస్తు తప్పి స్థలము వాయవ్య దిక్కుకు
తిరిగి వున్నయింట తిప్పలుండు
అగ్నిమూలకున్న బుగ్గియౌ భాగ్యమ్ము
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

స్థలములు

తూర్పుదిక్కు వీథి కూర్చుగా నున్నట్టి
స్థలము నెపుడు తూర్పు స్థలముగాను
వాస్తుశాస్త్రమందు వాసి కెక్కుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాల కూర్చుగా వీదులు
తనర పశ్చిమాన దక్షిణాన
ఇల్లులున్న చోటు ఈశాన్య స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము దిక్కు మొత్తమ్ము వీథితో
తూర్పు పశ్చిమాలు తోడి యిండ్లు
ఉండు నట్టి జాగ ఉత్తర స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చి మోత్తరాల పరగ వీధులు గల్గి
తనర యిండ్లు తూర్పు దక్షిణాల
వ్యాప్తి నుండు జాగ వాయవ్య స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము దిక్కు పరగ వీదులు కల్గి
దక్షిణోత్తరాలు తనరయిండ్లు
నిశ్చయముగ నున్న పశ్చిమ స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దిక్కు స్థలాలు - ఫలాలు

స్థలము చూపు దిక్కు సమముగా నాలుగు
దిక్కులందు వున్న బీటు స్థలము
దిక్కు సరిగ వున్న దిక్కులే వుండవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము !

ఇల్లు కట్టు స్థలము ఇంపొదిగా తూర్పు
దిక్కు తిరిగివున్న దక్కు శుభము
పశ్చిమమ్ము కూడ పట్టించు భాగ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇల్లు కట్టు స్థలము ఈశాన్య దిక్కుకు
తిరిగి వున్న సిరులు పెరుగగలవు
నిఋతి వైపుకున్న నింపు భయములింట
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము వైపు ఉనికిగా తిరిగిన
ఇచ్చు సిరులు యింట హెచ్చుగాను
దక్షిణమ్ముకూడ దక్కించు విజయాలు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

వాస్తు తప్పి స్థలము వాయవ్యదిక్కుకు
తిరిగి వున్నయింట తిప్పలుండు
అగ్నిమూలకున్న బుగ్గియౌ భాగ్యమ్ము
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

స్థలములు

తూర్పుదిక్కు వీథి కూర్పుగా నున్నట్టి
స్థలము నెపుడు తూర్పు స్థలముగాను
వాస్తుశాస్త్రమందు వాసికెక్కుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాల కూర్పుగా వీధులు
తనర పశ్చిమాన దక్షిణాన
ఇల్లులున్న చోటు ఈశాన్య స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము దిక్కు మొత్తమ్ము వీథితో
తూర్పు పశ్చిమాలు తోడి యిండ్లు
ఉండు నట్టి జాగ ఉత్తర స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమోత్తరాల పరగ వీదులు గల్గి
తనర యిండ్లు తూర్పు దక్షిణాల
వ్యాప్తి నుండు జాగ వాయవ్య స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము దిక్కు పరగ వీధులు కల్గి
దక్షిణోత్తరాలు తనరయిండ్లు
నిశ్చయముగ నున్న పశ్చిమ స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

స్థలములు

పరగ దక్షిణాన పశ్చిమదిశలోన
వీలు కలిగి నచట వీధులున్న
నైజరీతి నదియె నైరృతి స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ములోన దారిపొడుగున వీధి
తూర్పు పశ్చిమాల కూర్పు గాను
తనర యిండ్లు గలది దక్షిణ స్థలమగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దక్షిణాన కూర్పుగా వీధులు
పశ్చిమోత్తరాల పరగ యిండ్లు
అమరినట్టి స్థలము ఆగ్నేయస్థలమౌను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎట్టి స్థలముగాని అట్టి వీథికమరి
సింహద్వారముంచ చింతలేదు
ఉచ్ఛ దిశల స్థలము వుంచంగ వలయును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

స్థలము బట్టి వాస్తు సంపన్న మగుచుండు
వాస్తు బట్టి స్థలము వాసి కెక్కు
స్థలము వాస్తులకును సంబంద మిట్లుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కొలతలు

కోలు వడ్ల గింజ కొలతకు మూలము
వినికి చేసినాడు విశ్వకర్మ
మునుపు నుండి సాగె మూల కొలతగాను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరయ మూడు గింజలంగుళం బయ్యెను
అట్టి పదియు రెండు అడుగు యయ్యె
అడుగు యనగ జేన అరయగాను వితస్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రెండు జేనలంత ఉండునట్టి కొలత
ముందు నుండి సాగె మూరగాను
అరయ వాస్తు మూర హస్తమ్ముగా మారె
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

హస్త ద్వయము చేరి అరయ ధనుర్ముష్టి
తనర ముష్టిద్వయము దండమయ్యె
దండమనగ మునుపు దండమ్ము చేసిరి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దండ ద్వయము రాజ దండమ్ముగా నుండు
రాజదండ మునకె రాజసమ్ము
పరగ నిట్టి ద్వయము బ్రహ్మాండ దండమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటిస్థలం - కొలతలు

కొత్త యిల్లు కట్టుకొనెడి స్థలములోన
నాల్గు పక్కలెపుడు నసగులేక
సమము కొలతలున్న సౌఖ్యమ్ములబ్బును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎన్నుకొన్న నేల ఈశాన్యమందున
తెంపు వున్నయెడల చేటు కల్గు
వాయు వగ్ని నిఋతి వాస్తులో తగ్గొచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి సింహద్వార మింపుగ ఉత్తర
దక్షిణాల యందు తనరివుంటె
పశ్చిమమ్ము తూర్పు పరగ పాడవగును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి మొదటి తలుపు ఇంపుగ తూరుపు
పశ్చిమాలనున్న పరగ పాడవు
ఉనికి దక్షిణమ్ము ఉత్తరమ్ములనుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తనర హెచ్చుకొలత దక్షిణ దిశనుండి
ఉత్తరమ్ము వరకు ఉండవలెను
తూర్పు పశ్చిమాలు కూర్పుగా తగ్గాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటిస్థలం – కొలతలు

ఇల్లు కట్టబోవు ఇంటి స్థలములోని
పొడవు కొలత చూడ నిడువు గుండి
అడ్డు కొలతకన్న దొడ్డుగా నుండాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలముచూడ యింటి పొడవు కన్న
ఎక్కువైన యెడల మిక్కుటముగ
కాపురమ్ము చేయు కష్టాలు ఆయింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

త్రిభుజ రీతి భూమి తిప్పలాటలు బెట్టు
ఎన్నుకొనగ రాదు ఎక్కడైన
సహజలోపమున్న సరిచేయు సాధ్యమా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కాపురమ్ము లేవి కానట్టి పనులెల్ల
సేయదగును యట్టి చోటు లందు
ఆయతమ్ము కొలత అమరంగ వలయును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమరవలయు యింటి కనువైన కొలతలు
కొలత తప్ప యిల్లు కలత బెట్టు
కొలత లోని గుట్టు తొలుతనే కనిపెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గోడలు

గోడ గోడ చేరి గూడుగా మారును
గూడు గూడు చేరి వాడ లగును
వాడ వాడ చేరి వనరంగ నగరమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గోడ సరిగ నున్న గూడు సరిగనుండు
గూడు సరిగ వున్న గోడు లేదు
గోడ సరిగ లేక గూడు పాడగు చుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇళ్లు గోడలెపుడు రాళ్లతో కట్టంగ
గోడ బైటనుండి కొలత బెట్టు
మట్టి గోడ కొలత పెట్టు లోపలనుండి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇటుక గోడకెపుడు ఇబ్బంది పడకుండ
గోడ మధ్యనుండి కొలతబెట్టు
గోడ తీరు తెలిసి గుర్తులుపెట్టాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి గోడలెపుడు ఏమూలలోగాని
సగము కొలత గల్గి సాగవలయు
హెచ్చు తగ్గులున్న వచ్చును దోషాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వీధి పోట్లు

తూర్పు యింటి కెపుడు తూర్పు ఆగ్నేయమ్ము
వీధి పోటునిచ్చు విరివి చేటు
శుభము వీధిపోటు తూర్పు ఈశాన్యాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము యిల్లు ఉత్తర వాయవ్య
వీధి పోటు పొంద విధిగ చేటు
ఉంచు శుభము పోటు ఉత్తరీశాన్యాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము యిల్లు పశ్చిమ వాయవ్య
వీధి పోటు కలుగ వెంట శుభము
పోటు తెచ్చు పోటు పశ్చిమ నైరృతి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ము వెలయ దక్షిణా గ్నేయాన
వీధిపోటు యిల్లు వినుతి కెక్కు
దండనమ్ము పోటు దక్షిణ నైరృతి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వీధి పోటు చూచి వీలుగా యింటిని
కట్టు కొనడ మెపుడు కట్టు బాటు
పోటు లేక పోతె చేటేమి వుండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూలలు

ఈశుడుండు మూల ఈశాన్యమందుర
పుడమి లోన నీరు పుట్టు చోటు
పుట్టు చోటు నెపుడు మట్టమ్ముచేయకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇష్టపడును గంగ ఈశాన్యమందున
తిరుగలాడ తావు పెరుగ వలయు
పెంచకున్న మూల తుంచురా సంతతి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాలు కూర్చైన స్థలములో
పెరిగి వున్న మూల పెంచగలదు
కర్తి సిరుల పంట పూర్తిగా నాయింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు చూడకుండ వాయవ్య దిక్కులో
కట్టడాలు చేత పట్ట వద్దు
కోరకుండ యింట కొట్లాట కల్లను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు వుండ కుండ వాయవ్య దిశ జాగ
ముమ్మరించి లేక మూతపడిన
ఎచ్చి పట్టు మరియు పిరికి చావులు కల్గు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూలలు

వాస్తు బట్టి చూడ వాయవ్య దిశ జాగ
పెరుగ కున్న బతుకు మెరుగు పడును
గారవమ్ము ఎరులు పొరాడు చుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు సరిగ లేక వాయవ్య దిక్కులో
మూల పెరిగి వున్న ముప్పు కలుగు
జీవితాన తృప్తి జీర్ణించి పోవును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ముతోడ పొత్తు గలిగివుండ
పెనగి వాయుదిక్కు పెరిగి వుంటె
చేత డబ్బు పోయి చెడ్డలే జరుగును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు తోడ కొంత వాయవ్య దిశలోన
పరగ పశ్చిమమ్ము పెరిగి వున్న
పేరు పెరుగు చుండు పేరుకొనుసిరులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ గుణము ఒప్ప నైఋతి దిశలోన
జాగ తక్కువైన జరుగు శుభము
ఇల్లు సిరుల జల్లు కొల్లగా పెదజల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూలలు

తూర్పు దక్షిణాల తూర్పు నందలి మూల
పెరుగ రాదు దాని పెంచరాదు
అగ్ని భయము తగవు లాయింటిలో కల్గు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నిజము తెలియకుండ నైరృతి దిక్కులో
మూల పెంచవద్దు ముప్పు వచ్చు
కోర్టు శత్రు భయము కొల్లగా కల్గును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ మెరుగకుండ నైర్రృతి దిశలోని
చోటు కలుపుకొన్న చేటు కల్గు
ఊరకుండ వలయు ఉచితంగా వచ్చినా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ గుణము తెలిసి నైఋతి దిక్కులో
పశ్చిమమ్ము వచ్చి పక్కచేర
వ్యయము యింట కల్గు వ్యసనాలు వచ్చును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ము దప్పి దక్షిణమ్ము తోడుత
నిఋతిలోని జాగ పెరిగివున్న
ప్రాణభయము యింట ప్రాణాలు తోడును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూలలు

నిఋతి దిక్కులోని నియమమ్ము చొప్పన
మేడగాని పడిన గోడ కాని
బాగు చేయువేళ జాగు చేయగరాదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమర వాస్తు సూత్ర మాగ్నేయ దిశలోని
స్థలము తగ్గివున్న ఫలము మిన్న
భోగ భాగ్య కీర్తి యోగమ్ము సంపూర్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరయ వాస్తులేక ఆగ్నేయ దిశలోని
జాగ పెరిగివున్న బాగు పడవు
ఆర్థికాన లోటు ఆపదలకు చోటు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కూర్పు సరిగ లేక తూర్పు ఆగ్నేయమ్ము
పెరిగివున్న యింట పురుష సంతు
అంతరించి యిల్లు అబల సొమ్ముగ మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరయ దక్షిణమ్ము ఆగ్నేయ మూలలో
పెరిగివున్న బతుకు మురిగిపోవు
రోగబాధలుండు రూకలే మిగలవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రాచీలు

ప్రాచియనగ తూర్పు భావమ్ము భాషలో
తూర్పు దిశకు రెండు కూర్పులుండు
పరగ కూర్పులవియె ప్రాచీలు యనబడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పుదిక్కు లోన కూర్పుగా మధ్యలో
పరగు కేంద్రమెపుడు బ్రహ్మప్రాచీ
బ్రహ్మప్రాచినుండి భాగమ్ము కొలతలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలములోన ఈశాన్యభాగము
పెరిగివుంటె లేక తిరిగివుంటె
ఇదియె వాస్తునందు ఈశప్రాచీయగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఈశుస్థలములోన ఈశప్రాచీయమ్ము
ఇల్లు కట్టు నపుడు ఇమడవలయు
ఈశ ప్రాచియింటి కింఎతమ్మునుగూర్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్నిమూలకూర్పు ఆగ్నేయ ప్రాచీగ
ఐంద్ర ప్రాచిగాను అమరు చుండు
అమరినట్టి యింట ఆపద వెనువెంట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఖాళి జాగాలు

తూర్పు లోన జాగ మూర్పు లేకుండగ
ఖాళి గున్న యెడల కల్ప తరువు
ఎంత ఖాళి వుంచ అంత సౌఖ్యమునిచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి తూర్పు దిశన ఎట్టిస్థలమున్నను
ఇంటి స్థలము తోకి ఇంగడించు
తూర్పు జాగ వున్న తూరు పాఋను కీర్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పులోని జాగ పూర్తిగా లేకున్న
పశ్చిమమ్ముకన్న నిశ్చయముగ
మించునట్లు పెంచు పంచగలదు కీర్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాలు కూర్చైన చోటులో
ఎక్కువైన చోటు ఏర్పడాలి
జాగ ఎక్కువైతె జాగు సేయదు కీర్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలములోన ఈశాన్యదిక్కులో
కట్టడాలు ఏవి పెట్టవద్దు
జాగ ఖాళిగాంచు జాతకమ్మే మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఖాళీ జాగాలు

ఉత్తరాన జాగ ఊరికే వుంచుకో
ముప్పు రాదు దాని ముట్టుకున్న
ఎంత జాగ వదులు అంత సౌఖ్యము కలుగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము లోన ఊరకుంటే జాగ
దక్షిణమ్ము కన్న తక్కువైతె
రోగ బాధ కల్గు రొక్కమ్ము దక్కదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన జాగ వుండ కుండగ జేసి
దక్షిణాన ఖాళీ దాపురిస్తె
అట్టి చోట యిల్లు అన్యుల పాలౌను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము హద్దు లక్షణమ్ముగ జేసి
ఇల్లు కట్ట వలయు ఇంటి పెద్ద
ఉంచరాదు జాగ ఉత్తరమ్ముకు మిన్న
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి కంత ప్రాణ మిచ్చేది జాగాలు
ఉంచ వలెను యింట ఊపిరాడ
జాగ లేని యిల్లు బాగు చేయగలేము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూతలు

కట్ట బడిన యింటి చుట్టు గోడ దిశను
మూల కట్టడాలు మూత వేయు
వాస్తు తెలిసి మూత వాటమ్ముగావుంచు
వాస్తు వమ్ముగాదు   వాస్తవమ్ము

ఇంటి ప్రహరి కున్న ఈశుదిక్కున గాని
అగ్ని వాయు దిక్కు అందుగాని
మూల లెపుడు నిండ మూతపడగ రాదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ గుణము తెలిసి నైర్పతి దిక్కులో
కట్ట బడిన ఇంటి చుట్టు గోడ
మూల ఎపుడు నిండ మూతగా వుంచాలి
వాస్తు వమ్ముగాదు   వాస్తవమ్ము

ఇంటి లోన వున్న ఈశాన్య గదికొక్క
వాకిలుండ రాదు వాస్తు తప్పి
ఉంచు తూర్పు లేక ఉత్తరమ్ము తలుపు
వాస్తు వమ్ముగాదు   వాస్తవమ్ము

సలుపు ఈశుమూత సంతాన శాపమ్ము
నిరుతి మూత కలుపు నిండు శుభము
అగ్ని వాయు మూత లాపదల పిలుపు
వాస్తు వమ్ముగాదు   వాస్తవమ్ము

ఎత్తు పల్లాల ఫలితాలు

తూర్పు పల్ల మున్న కూర్పుగా నేర్పడు
కీర్తి సిరులు ఇంట పూర్తిగాను
సంతరించు ఎత్తు సంతాన నాశనం
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు లోన జాగ కూర్పుగా పల్లమై
ఎత్తు పశ్చిమాన ఏర్పడంగ
పశువు లింట ఎదుగు పాడిపంటలు ఒదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము!

ఇంటి కెపుడు శుభము ఈశాన్యమున త
ఇల్లు సిరుల తోడ ఎదుగు చుండు
మిన్ను దేవ మూల కొల్లుగా మూరును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలములోన ఈశాన్యమందున
ఎత్తు నిఋతి కన్న ఎక్కువైన
ఋణము పెరిగి యింట దారుణాలుక
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి జాగలోన ఈశాన్య పల్లము
నిగిడి ఎత్తు వున్న నిఋతి దిక్కు
సిరుల తోడ సంతు విరివిగా నిచ్చును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన జాగ మొత్తమ్ము పల్లమై
ఉండవలయు దాని నుంచ వలయు
ఎత్తు చేయబోతె కత్తిగా మారును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన జాగ ఎత్తుగా వున్నచో
ఇంట నున్న ధనము మంట గలియు
ఆడు వారికింట అబ్బురా రోగాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము దిక్కు ఎత్తుగా ఉంచకు
చెడ్డ జరుగు యింట చేటు కల్గు
పల్ల మున్న యెడల కొల్లగా సౌఖ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము చూపు ఉత్తమ ఫలితాలు
స్త్రీల పైన మరియు సిరుల పైన
ఉత్తరమ్ము నెపుడు ఎత్తుగా వుంచకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటినేల కన్న ఇంకింత తగ్గులో
ఉత్తరాన నేల ఉండ వలయు
మిద్దె పైన కూడ మించకుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు పల్లాలు

వాస్తు చెప్పినట్లు వాయవ్య భాగమ్ము
తగ్గి వుండె నేని ఎగ్గులేదు
తగ్గ వలయు నంచు తగ్గించ రాదయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఈశు చోటు కన్న ఇంకింత పల్లమ్ము
వాయుదిశన వున్న వాస్తు తప్పె
వ్యాధి బాధ వింట వ్యాజమ్ము లుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్ని నిఋతి దిక్కు లమరంగ పల్లమై
ఈశు చోటుకన్న ఎత్తు కలది
వానకెక్కు నట్టి వాయవ్య భాగమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి వాయుదిక్కు ఈశాన్యమున కన్న
ఎత్తు గున్న యెడల ఎదగ గలదు
ఇంటధనము మిగుల పెంట జయము పనుల
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరయ వాయుదిక్కు ఆగ్నేయ నైరృతుల
కన్న మిగుల ఎత్తు వున్న యెడల
చెడుగు యింటిలోన చెడుగుడులే ఆడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు పల్లాలు

అరయ వాయుదిక్కు ఆగ్నేయనైరృతుల
కన్న మిగుల పల్ల మున్నయెడల
శుభము తోడ యిల్లు శోభిల్లు చుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవము

అరయ వాయుదిక్కు అధికమ్ముగా యెత్తు
అగ్గిమూల అంత తగ్గి వున్న
అగ్గి చావు భయము అధికమ్ముగా కల్గు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన ఎత్తు పదిలమ్ముగా నున్న
సంతు కెపుడు కీర్తి సొంత మగును
ఎత్తు చేయకున్న చిత్తు చేయగ జూచు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన జాగ పల్లమ్ముగా నున్న
పేరు డబ్బు లింట పెరుగబోవు
పశ్చిమమ్ము నెపుడు పల్లమ్ము సేయకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన స్థలము పల్లమ్ముగా నుండి
ఎత్తు తూర్పులోన ఎదిగి వుంటె
ఇంటిలోన డబ్బు ఇబ్బంది వుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు పల్లాలు

జనుల పనుల కెల్ల జనన మీశాన్యమ్ము
ప్రాణమిచ్చు నీరు పారు చోటు
మారణమ్ము మైత్రి మరణమ్ము నైరృతి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైఋతిదిశ ఎత్తు నైజమ్ముగా కూర్చు
సిరులు కీర్తి యింట స్థిరముగాను
పల్ల ముంటె చెరుపు కొల్లగా జరుగును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు చేయవలెను మొత్తమ్ము నైరృతి
చెట్టు చేమలున్న కొట్టబోకు
రాతి గుట్టలున్న రంజిల్లు నీయిల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము ఎత్తు రక్షణమ్ముగ నుండు
ఇంట సిరుల కెపుడు ఇంపుగాను
పల్ల ముంటె ధనము చల్లగా జారును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి దక్షిణమ్ము ఇచ్చు సౌభాగ్యాలు
మిట్ట చేసి దాని కట్టి నపుడు
ఆడు వారికింట అన్నిటా సౌఖ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు పల్లాలు

ఈశు మూలకన్న ఇంటినైరృతి జాగ
తగ్గులోనవుండి తనర నీరు
నిఋతి దిక్కు పార సేరాలు జరుగును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు చేయవలయు ఎట్టి స్థలము గాని
దక్షిణమ్ము లోన తప్పకుండ
అబ్బగలవు యింట ఆరోగ్యభాగ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము యిల్లు దశమార వలెనన్న
ఎత్తు లోన దాని నెత్తవలయు
దక్షిణాన యింటి ద్వారాలు వుంచుకో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరయ వాస్తు బట్టి ఆగ్నేయ దిశలోన
తగ్గు లున్నయెడల ఎగ్గు కాదు
తగ్గ వలయు నంచు తగ్గించరాదయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నిరుతి దిక్కు కన్న నియమమ్ము చొప్పన
అగ్నిమూల యింట అణిగివుంటె
ఇంట శుభములన్ని వెంటనే కల్గును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎత్తు పల్లాలు

వాస్తు రీత్యయింటు వాయవ్య దిశకన్న
అగ్గి మూల మిగుల అధికమైతె
ధనము ఇంటియందు ఘనముగా నుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి వాస్తులోన ఈశాన్యదిశకన్న
అగ్గిమూల యింట తగ్గివున్న
దుష్ట బుద్ధు లింట ఇష్టమ్ముగా పుట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు శాస్త్ర రీత్య వాయవ్యదిశకన్న
అగ్గి మూల గనుక తగ్గి వుంటె
అగ్ని శత్రు భయము ఆధిపత్యముచేయు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అధికమైన పల్ల మాగ్నేయ దిక్కులో
వాయుదిక్కు ఎత్తు వాస్తు తప్పి
శత్రు భయము నింపి శాంతి పోగొట్టును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉచ్చమందు స్థలము ఖచ్చితమ్ముగ తగ్గు
ఉండ వలెను దాని నుంచ వలెను
నీచమందు జాగ నిండు ఎత్తుగ నుంచు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తేలిక - బరువులు

తూర్పు ఉత్తరాన తూకమ్ము పెట్టకు
పెట్టి నేని సిరులు పుట్ట బోవు
తూక మెదిగి సిరుల తూగాడ వచ్చురా
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన జాగ మొత్తమ్ము తేలికై
ఉండవలయు దాని నుంచవలయు
బరువు వేయ తంట సిరుల కరువు లింట
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు చెప్పినట్లు వాయువ్య ఈశాన్య
దిక్కు లందు బరువు ఎక్కువైన
అట్టి యింటిలోన అభివృద్ధి వుండదు
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన బరువు నిశ్చింతగా బెట్టు
బరువు వల్ల యిల్లు బాగుపడును
బరువు వుంచకున్న భారమౌ బతుకులు
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట పనికిరాని ఇంటి సామానంత
నిఋతి దిక్కులోన నింపవచ్చు
ఎంత బరువు పెట్టు అంత పరువు పుట్టు
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

ఉచ్ఛ నీచ స్థానాలు

ఉచ్ఛ మనగ మేలు కుపకరించే జాగ
నీచ మనగ కీడు నింపు స్థలము
ఉచ్ఛ స్థలములోన యిచ్ఛగా జీవించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నిబ్బ రమ్ము లేక నీచస్థానము లోన
ద్వార ముంచ ఇల్లు ఘోరమగును
ఉచ్ఛ మందు వుంచ ఇచ్ఛలు ఫలియించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ముఖ్యమెపుడు ఇంటి ముఖ దిక్కు నడకలు
ఉచ్ఛ మందు వాకి లుంచవలయు
ఉచ్ఛ మందు నడక హెచ్చుగా శుభమిచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము తూర్పు ఉచ్ఛమ్ముగా నుండు
పరగ దక్షిణమ్ము పశ్చిమమ్ము
నీచ స్థలములంటు నియమమ్ము వాస్తులో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దిక్కులోన తూర్పు ఈశాన్యమ్ము
ఉచ్ఛ స్థలము గాన ఖచ్చితముగ
తలుపు బెట్ట యింటి తలుపు దట్టును కీర్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉచ్ఛ నీచ స్థానాలు

తూర్పు దిక్కులోన తూర్పు ఆగ్నేయమ్ము
ఉచ్ఛస్థలము గాదు ఖచ్చితముగ
ద్వార ముంచ నచట ఘోరమ్ము జరుగును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దిక్కు నున్న ద్వారమ్ము లన్నియు
తాక వలయు ఈశు జాగ నెపుడు
సంతసాలు యింట సంతానమునకుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ములోన ఉత్తరీశాన్యమ్ము
ఉచ్ఛ స్థలముగాన ఉంచు తలుపు
సిరులు ఇంటిలోన స్థిరముగా నుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ములోన ఉత్తరవాయవ్య
స్థానమెపుడు నీచ స్థలము గాన
వాకిలున్న యిల్లు లేకి కొంపగ మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన వున్న మెత్తమ్ము ద్వారాలు
ఈశు స్థలము నంటి ఇమడ వలయు
తెలివి కలిమి అచట చెలిమి చేయుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉచ్ఛ నీచ స్థానాలు

ఉత్తరాన ఉండు ఉత్తర వాయవ్య
చోటు లోన తలుపు చేటు దెచ్చు
మూడగలదు కీడు మూడవ సంతుపై
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పులోన తలుపు తూర్పుగా లేకుండ
మిగత దిక్కులందు మిగల కుండ
తలుపులున్న యింట గెలుపు లేకుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము లోన ద్వారమ్ము లేకుండ
తక్కిన దిశలందు తలుపులున్న
శుభము తోడ మిగుల శోభిల్లు నాయిల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తలుపు పశ్చిమాన తగిలించ కుండగ
తక్కిన దిశలందు తలుపులుంచ
అట్టి యింట శుభము అన్నింట కల్గును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన తలుపు ఉండకుండగ జేసి
తక్కిన దిశలందు తలుపులుంచ
అట్టి యింట జరుగు అన్నింట అశుభము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

ఇల్లు కట్టునపుడు ఇంపాదిగా మొదట
స్థలము చూడ వలయు ఫలము కలుగ
తప్పలున్న యెడల తప్పించగా వలయు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మొట్ట మొదట యిల్లు కట్టడానికి ముందు
బావి తవ్వ వలయు బాగ చూచి
ఇంటి స్థలము కెపుడు ఈశాన్య భాగాన
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

లోపముండి నీరు లోపల పడకున్న
గొయ్యి గాని లోతు గుంత గాని
తప్పకుండ అందు తవ్వంగ వలయును
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాలు కూర్పుగా తగ్గించు
పరగ ఎత్తుగుంచు పశ్చిమమ్ము
దక్షిణాన ఎత్తు లక్షణమ్ముగ నుంచు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

దిట్ట పరచు స్థలము దిక్కు నైరృతి [illegible]
ఎత్తు చేయ సిరులు పొత్తు చేయు
తగ్గ చేతు వేని తగ్గిపోదువు నీవు
వాస్తు వమ్ముకాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

అన్ని దిశలకన్న మిన్నగా నైరృతి
ఉంచవలయు దాని ఉన్నతాన
తగ్గులోన వుంచు తక్కిన దిక్కులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలములోన ఈశాన్య భాగమ్ము
నిగ్గు చేయు చుండు తగ్గుగున్న
ఎత్తుగున్న యెడల ఎగ్గు సేయుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అచ్చివచ్చు స్థలము ఆగ్నేయ భాగాన
దిక్కు నిఋతి కన్న తగ్గు చేయ
మిగత రెంటికన్న మిన్నగా వుంచంగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు తప్పకుండ వాయువ్య భాగమ్ము
అగ్గి నిఋతి కన్న తగ్గులోన
ఎత్తు చేయవలయు ఈశాన్యమున కన్న
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు శాస్త్ర మొప్ప వాయువ్య ఆగ్నేయ
దిక్కు లెపుడు నిఋతి దిక్కుకన్న
సగ్గు గల్గి రెండు సమముగా వుండాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

అరయ దక్షిణమ్ము ఆగ్నేయ తూరుపు
చేరు వైపులన్ని చేర్చి యెపుడు
కట్టరాదు పనుల కలిగించు పనిచేటు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నీటి మూలనుండి నిప్పు మూల వరకు
నడుమ నున్న నేల నడుము తగ్గి
నిఋతి వాయు మధ్య నిగిడి ఎత్తుగ నుంచు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట ఇల్లు కట్టిన వారికి
వంశ మందు మంచి అంశ ముండు
ఆయువృద్ధి పొందు ఆయిల్లు కనువిందు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము వాయు పొత్తలో పల్లమ్ము
అగ్ని దక్షిణాల అంతరాన
ఎత్తు గున్న నేల ఏర్పడు సుపథ గా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట యిల్లు కట్టుకో వచ్చును
బతుకు సాగగలదు గతుకు లేక
శాంతి సిరుల తోడ సౌఖ్యమ్ములబ్బును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

అన్ని దిశలకన్న మిన్నగా నైరృతి
ఉంచవలయు దాని ఉన్నతాన
తగ్గులోన వుంచు తక్కిన దిక్కులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలములోన ఈశాన్య భాగమ్ము
నిగ్గు చేయు చుండు తగ్గుగున్న
ఎత్తుగున్న యెడల ఎగ్గు సేయుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అచ్చివచ్చు స్థలము ఆగ్నేయ భాగాన
దిక్కు నిఋతి కన్న తగ్గు చేయ
మిగత రెంటికన్న మిన్నగా వుంచంగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు తప్పకుండ వాయవ్య భాగమ్ము
అగ్ని నిఋతి కన్న తగ్గులోన
ఎత్తు చేయవలయు ఈశాన్యమున కన్న
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు శాస్త్ర మెప్ప వాయవ్య ఆగ్నేయ
దిక్కు లెపుడు నిఋతి దిక్కుకన్న
సగ్గు గల్గి రెండు సమముగా వుండాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

అరయ దక్షిణమ్ము ఆగ్నేయ తూరుపు
చేరు వైపులన్ని చేర్చి యెపుడు
కట్టరాదు పనుల కలిగించు పనిచేటు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నీటి మూలనుండి నిప్పు మూల వరకు
నడుమ నున్న నేల నడుము తగ్గి
నిఋతి వాయు మధ్య నిగిడి ఎత్తుగ నుంచు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట ఇల్లు కట్టిన వారికి
వంశ మందు మంచి అంశ ముండు
ఆయువృద్ధి పొందు ఆయిల్లు కనువిందు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము వాయు పొత్తలో పల్లమ్ము
అగ్ని దక్షిణాల అంతరాన
ఎత్తు గున్న నేల ఏర్పడు సుపథ గా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట యిల్లు కట్టుకో వచ్చును
బతుకు సాగగలదు గతుకు లేక
శాంతి సరుల తోడ సౌఖ్యమ్ములబ్బును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

ఉత్తరమ్ము ఈశు పొత్తులో పల్లమ్ము
నిఋతి దక్షిణాలు నిగిడి నడుమ
పుణ్య భూమి యంచు పూర్వులు పిలిచారు
వాస్తు వమ్ముగాద్సు వాస్తవమ్ము

ఇట్టి చోట యిల్లు కట్టి చోటును చూడు
పరుల మించి యుంట సిరుల పంట
శుభము తోటి జంట ఇభయానులకు వెంట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అగ్గి తూర్పు మధ్య అరయంగ పల్లమ్ము
పడమర వరుణలకు నడుమఎత్తు
పరగు నిట్టినేల పైతామహావీధి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇటి చోట యిల్లు కట్టుకో వచ్చును
అలుపులేక ఉందు రాడవారు
శుభము లింటిలోన అభయమ్ముగాగల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తనర పల్లమగ్గి దక్షిణాల నడుమ
ఉత్తరమ్ము వాయి వెత్తు మధ్య
అట్టినేల కెపుడు ఆపద అనిపేరు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

ఇల్లు కట్టరాదు ఇట్టి చోట నెపుడు
కల్ల చుండు యింట కలహ మెపుడు
ఆపదల పదాని కర్థమ్ము చూపించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము నిఋతి పల్లమ్ము మధ్యలో
ఈశు తూర్పు మధ్య ఎత్తుగున్న
నేల రోగవర్ధనీయ మనగ జెల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట యిల్లు కట్టి కాపురమున్న
సంతసాలు యింట సంతకేగు
రోగ బాధ చేత రోదనాలుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము వాయు పల్లమ్ముగా నుండి
అగ్ని తూర్పు మధ్య అధికమ్మైన
అట్టి నేల పేరు అసుర భూమిగనుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట ఇల్లు ఇంపార కట్టకు
కట్టు కొన్న యడల కల్లచుండు
పరగ నాశనమ్ము పశువులు శిశువులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

తనర పల్ల మగుచు దక్షిణ నిఋతులు
ఉత్తరమ్ము ఈశు ఎత్తు నున్న
అవని రుద్ర భూమి యనబడు చుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇట్టి చోట ఇల్లు కట్టుకోకూడదు
మూడు తరము లింట ముప్పు గల్గు
వాస్తు తప్పినీదు వంశమ్ము నశియించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇద్దరు యజమాను లిరువురు ఒకచోట
వరుస రెండు యిండ్ల వలమునంటి
మొదటి యింటి ముందు తుదలోన కట్టొచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కట్ట బడిన ఇల్లు కల్గిన ఎత్తులో
సగము కొలత గల్గు స్థలము విడిచి
రెండు నెలిగి కట్టు రెండవ యింటిని
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి గోడ ఎత్తు యింటి నేల వెడల్పు
రెండు సమముగాను వుండ వలెను
కొలత సరిగవున్న ఫలితముండును మిన్న
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

పరగ ఉత్తరమ్ము పశ్చిమ దిశతోడ
వాయు దిక్కు కలుప వరుస తప్ప
కట్ట బోకు యట్లు కలిగించు యిక్కట్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము తూర్పు ఉత్తగా వుంచాలి
తనర పశ్చిమాన దక్షిణాన
హద్దు చేస యిల్లు పద్ధతిగా కట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నాల్గు తట్టు లందు నాల్గు తలుపులున్న
ఇంట వాస్తుదోష మంట బోదు
అనుచు ముందుగానె మును లెల్ల పలికిరి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇల్లు కట్టు నపుడు ఈశాన్య దిక్కుతో
తూర్పు ఉత్తరాలు కూర్పు చేసి
కట్టు నెడల పనులు కడతేరు చుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ మొప్పనట్లు నైరృతి దిక్కుతో
పరగ దక్షిణమ్ము పశ్చిమమ్ము
చేర్చి కట్ట వలయు చేకూరు పనులన్ని
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహ నిర్మాణ సూత్రాలు

వాస్తు ఒప్పనట్లు వనరుగా ఒకసారి
కట్టి కాపురమ్ము పెట్టినట్టి
ఇంటి నెపుడు మరల ఇట్టట్టు పెంచకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వీధి ననుసరించి విధిగాను తలవాకి
టుంచవలెను యింట ఉనికి చేసి
వీధినుండి నడక విభవమ్ము చేకూర్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట మధ్యనున్న ఇంటి స్థలమునంత
ఇంటి గర్భమంచు ఇలను నొప్ప
నిర్ణయించు కొలత నిర్దిష్టముగ లేదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అంటు గోడ పెట్టి అటుపక్క ఇటుపక్క
ఇండ్లు కట్టు కీడు ఇనుమడించు
అధిక గృహములుండ ఆదోషముండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి నాల్గు గోడ లింపుగా ధృడముగా
ఉండవలెనుగాని ఉబ్బరాదు
గోడ తల్పులున్న గోడులు తప్పవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

సిహద్వారగృహ నిర్మాణం

తూర్పు స్థలములోన తూర్పు సింహద్వార
మున్న యిల్లు కట్ట మిన్నగాను
అష్టసిరులు యింట ఇష్టమ్ముగా నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు స్థలము లోన నేర్పు లేకుండగ
ఉత్తరమ్ము ద్వారమున్న యిల్లు
కట్టరాదు ఇంట నష్టాలు కల్గును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు స్థలములోన కూర్పు లేకుండగ
దక్షిణమ్ము సింహద్వార మిల్లు
కట్టరాదు సిరుల కంటకమ్ముగ మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఈశు స్థలము లోన ఇమిడించు యింటిని
ఉత్తరమ్ము ద్వారముండు నట్లు
ఇంట సిరులు కీర్తి పంటలే పండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఈశుస్థలములోన ఇమిడించు యింటికి
తూర్పు వాకిలుంచు కూర్పుగాను
అన్ని సుఖములింట అబ్బుచుండును వెంట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

సిహద్వారగృహ నిర్మాణం

ఉత్తరమ్ము స్థలము ఉపయోగ మింటికి
ఉత్తరమ్ము ద్వార ముంచు నెడల
సిరులు యింటి లోన సిద్ధించ గలవయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము స్థలము ఉపయోగముండదు
పడమర దిశన తల వాకిలుంచ
ఇంటిలోన చెడుగు ఇష్టమ్ముగా జరుగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము స్థలము పడమట తలవాకి
లున్నయింటి కెపుడు ఉపకరించు
అట్టి యింట శుభము లన్నింటిలో కల్గు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము స్థలము పనికి రాకుండగ
ఉత్తరాన వాకి లుంచ వద్దు
ఇంటి కెపుడు చేటు ఇంటివారికి పోటు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము స్థలము పనికి రాకుండును
దక్షిణాన సింహ ద్వారముంచ
సంపదలకు తూటు సౌఖ్యాలకే కాటు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

సిహద్వారగృహ నిర్మాణం

వాస్తు దప్పకుండ వాయవ్య స్థలములో
పడమర దిశన తల వాకిలుంచి
ఇల్లు కట్టి చూడు ఇంటిలో జయముండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు తప్పె నట్లు వాయవ్య స్థలములో
ఉత్తరాన ద్వార మున్న యింట
ఉండు శత్రుభయము మెండుగా దు ఖమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ మెరుగ కుండ నైర్ఋతి స్థలమందు
దక్షిణాన సింహ ద్వారముంచి
ఇల్లు కట్టరాదు ఇంట నాశము కల్గు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ గుణము తెలిసి నైర్ఋతి స్థలమందు
పడమరదిశన తల వాకిలుంచి
ఇల్లు కట్టు నెడల కొల్లగా సిరులుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము స్థలము లక్షణమ్ముగ నుండు
దక్షిణమ్ము సింహ ద్వార ముంచ
ఆస్తి వృద్ధి యింట జాస్తిగా వుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

సిహద్వారగృహ నిర్మాణం

లక్షణమ్ము లేక దక్షిణ స్థలములో
తనర తూర్పు సంహ ద్వారముంచ
లక్షలున్న వాని భిక్షగానిగ జేయు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ము చెడును దక్షిణ స్థలములో
తనర పశ్చిమాన ద్వారముంచ
అనుభవించు హాని అయింట యజమాని
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమరు నట్లు వాస్తు ఆగ్నేయ స్థలములో
తనర తూర్పు సింహ ద్వార ముంచి
ఇల్లు కట్టవలయు ఇంట సౌభాగ్యము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమరకుండునట్లు ఆగ్నేయ స్థలములో
దక్షిణాన సింహ ద్వార ముంచ
నాస్తి సిరులు వంశ నాశమ్ము కల్గును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమరునట్లు యింట ఆగ్నేయ దిక్కులో
దక్షిణాన ముఖ్య ద్వారముంచు
వృద్ధి నొందు సిరులు వంశమ్ము హెచ్చుగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గృహదిశ నిర్ణయం

తూర్పు తలుపు యింట కూర్చుగా నున్నచో
చెల్లు నదియె పడమర ఇల్లుగాను
అట్టి యింట కీర్తి పట్టుగా నుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన తలుపు పట్టుగా నున్నట్టి
చెల్లు నదియె తూర్పు ఇల్లుగాను
అట్టి యింట పడతి అష్టసిరుల పొందు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన తలుపు లక్షణమ్ముగ నున్న
చెల్లు ఉత్తరమ్ము యిల్లుగాను
ఇచ్చి పుచ్చుకొనుట హెచ్చుగా నేర్పడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన తలుపు ఉన్నట్టి యింటిని
చెల్లు దక్షిణంపు ఇల్లుగాను
అట్టి యింట దనము అభివృద్ధి చెందును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి మొదటి తలుపు ఇమిడిన దిక్కుకు
వెనుక నున్న భాగమునకు వున్న
దిక్కు బట్టి యిల్లు దిక్కునే పిలుతురు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వారాలు

ఇంటి కొకటె తలుపు ఇముడుకోవలెనన్న
ఉంచ వలెను తూర్పు ఉత్తరాల
దక్షిణ పడమరలు లక్షణమ్ములు గావు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రెండు తలుపులింట వుండుటే జరిగితే
తూర్పు ఉత్తరాల కూర్పు చేయి
దక్షిణ పడమరల ద్వారాలు వుంచకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దక్షిణాల తూర్పు పడమరల
రెండు తలుపు లింటి కుండ వచ్చు
ఉంచు కొనగవచ్చు ఉత్తర దక్షిణాల
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు పశ్చిమాల తూర్పు ఉత్తరాలలో
ఉంచు రెండు తలుపు లునికి చేస
తలుపులుంచునపుడు తలపోయు నియమమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన మూడు ద్వారాలు వుంచంగ
తరుణి కింట చేటు నిబుతి చోటు
ద్వారముంచ వలయు దక్షిణాగ్నేయాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వారాలు

గూడు పశ్చిమాన మూడు తలుపులున్న
ఒకటి పశ్చిమాన యుంచ వలయు
వరుస రెండు నిఋతి వాయు దిశల నుంచు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన నిఋతి ఫలము చెడ్డగ చూప
సిద్ధ పడును యింటి పెద్దపైన
పెద్ద కొడుకు పైన పెను సిరుల పైన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము మరియు పశ్చిమ వాయవ్య
దిశలనుండు తలుపు వశము సేయు
శుభము లింటి లోన అభయమ్ముగానుండ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

గూడు ఉత్తరాన మూడు తలుపులున్న
ఒకటి ఉత్తరాన ఉంచవలయు
వరుస రెండు ఈశు వాయుదిశల నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన మరియు ఉత్తరీ శాన్యాన
దిశల తలుపు యింటి దశను మార్చు
అష్టసరులు యింట ఇష్టమ్ముగా వచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వారాలు

ఉత్తరాన యింటి కున్న ద్వారాలన్ని
వాయుదిక్కు నంటి వేయరాదు
అట్టి చోట చోర అగ్ని బాధలు కల్గు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము లోన పశ్చిమ వాయవ్య
స్థాన ముచ్చ మమ్ము గాన యచట
వాకి లుంచ వలయు వసియించు శుభ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము।

పశ్చిమమ్ము లోన పశ్చిమ నైరృతి
నీచ జాగ గాన నియతి దెలిసి
వాకిలుంచవద్దు వాటిల్లు నష్టాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము లోన దక్షిణా గ్నేయము
ఉచ్చ స్థలము వాకి లుంచె సేని
సాగు చుండు యింట సామాన్య ఫలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము లోన దక్షిణ నైరృతి
లోన వాకిలుంచ లోటు కలుగు
ఆర్థికాన యింట అఖిల ఆరోగ్యాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వారాలు

మూడు తలుపులింట వాడుకోవలెనన్న
ఉనికి బట్టి తలుపు పనికి వచ్చు
ఉత్తరాన తూర్పు ఉంచు పడమరల
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట నిఋతి గదికి ఒంటి తలుపుగాని
రెండు గాని తలుపు లుండవచ్చు
మూడు నాల్గు సంఖ్య ముఖ్యంగ సరిపోదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నాల్గు వైపు లందు నడయాడ వాకిళ్లు
ఉన్న యింట నరులు ఉండ గలవు
ఉత్తరమ్ము తూర్పు ఎత్తుగా ఉంచకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన వాకిలున్నట్టి యింటిలో
తూర్పులోన జాగ కూర్పు లేక
నిఋతి వాకి లుంచ నిలుకడే వుండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాకిలనగ యింటి వాస్తులో ముఖ్యమ్ము
ఉచ్ఛమందు దీని ఉంచవలయు
నీచ మందు ఎపుడు నిలుపంగ రాదయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వారాలు

మూడు తలుపులింట వాడుకోవలెనన్న
తూర్పు ఉత్తరాల కూర్పు తోడ
దక్షిణాన కూడ ద్వారాలు ఉంచుకో
వాస్తు నమ్మకాదు వాస్తవమ్ము

మూడు తలుపు లింట వాడుకోవలెనన్న
తూర్పు పశ్చిమాల కూర్పు తోడ
దక్షిణమ్ములోన ద్వారాలు ఉంచకు
వాస్తు నమ్మకాదు వాస్తవమ్ము

మూడు తలుపు లింట వాడుకో వలెనన్న
తూర్పు ఉత్తరాల కూర్పు లోన
దక్షిణాన కూడ ద్వారాలు ఉంచుకో
వాస్తు నమ్మకాదు వాస్తవమ్ము

మూడు తలుపులింట వాడుకోవలెనన్న
పనికి రాని దిశలు పశ్చిమమ్ము
దక్షిణమ్ము తూర్పు ద్వారాలు ఉంచంగ
వాస్తు నమ్మకాదు వాస్తవమ్ము

మూడు తలుపులింట వాడుకోవలెనన్న
ద్వారముంచరాదు దక్షిణాన
ఉత్తరము పడమర ఉపయోగమే లేదు
వాస్తు నమ్మకాదు వాస్తవమ్ము

ద్వార సంఖ్య ఫలితాలు

ఇంట రెండు తలుపు లిరుదిక్కు నందున
ఉంచు కొనుట ఎపుడు ఉత్తమమ్ము
మునుపు చెప్పినారు మునులు శాస్త్రములోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మూడు తలుపు లున్న ముప్పు
లేని పోని కలత లేపు చుండు
శంకలుద్భ వించు శత్రువు లె
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నాల్గు తలుపులున్న నలతలే లేకుండ
దేహపుష్టి పట్టు దేహమందు
ఆయు వృద్ధి యుండు ఆయింటిలో మెండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఐదు తలుపు లున్న అగసొట్ల రోగాలు
తీరకుండ యింట తిష్టవేసి
పిల్చి పిప్పి చేసి పిల్చుక పోవును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఆరు తలుపులున్న ఆరు నూరుగ మారు
సంతసాలు యింట సాగు చుండు
పుత్ర లాభముండు పురివిచ్చు వంశమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వార సంఖ్య ఫలితాలు

ఏడు తలుపు లున్న ఎడబాటు లుండ
ఎపుడు యింటిలోన ఏడ్పులుండు
తుదకు ఏడ్పులోనె తుదముట్టు బతుక
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అష్ట ద్వార సంఖ్య ఇష్టాలు కూర్చును
సఖ్య ముండు యింట సౌఖ్యమబ్బు
సకల సిరులు యింట సంతుష్టిగా నుం
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తొమ్మిది తలుపులను తొడవుగా కూర్చి
అగ్ని భయము యింట ఆవరించు
భయము లున్న బతుకు నయముగా సాగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పదియు తలుపులింటి పరిధిలో నుండం
శోభ నొందు గాని చోర బాధ
ఆడవారి బతుకు అధ్వాన్నముగ మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పరగ యింటి లోన పదకొండు వాకిళ్ల
ఉండె నేని ధనము ఉండబోదు
చేతి లోన డబ్బు చేజారి పోవును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ద్వార సంఖ్య ఫలితాలు

పాటు కొద్ది యింట పన్నెండు వాకిళ్ల
పరగు నేని మేలు జరుగు చుండు
కీడు చేయువారు కిమ్మన కుందురు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

విధము దప్పి యింట పదమూడు వాకిండ్ల
ఉండెనేని బతుకు బండ బారు
కాలుడింటి లోన కాలు పెట్టుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పాదు కొనగ వచ్చు పదనాల్గు వాకిండ్ల
చేతి లోకి డబ్బు చేర వచ్చు
చేత డబ్బులుంటె చెప్పేది యేముంది
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పాటు దప్పియింట పదునైదు వాకిండ్ల
పాదుకున్న పనులు పాలు మాలు
పనికిరాని దాని పాటింప పనిలేదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పథక మెఱిగి యింట పదహారు వాకిండ్ల
ఉండె నేని అండ దండలుండు
శుభము తోడ యిల్లు శోభిల్లు చుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి ముందు తలుపు

ఇంటి మొదటి తలుపు కిరుప్రక్క కిటికీలు
లేనిచో గృహ యజమాని కుండు
రోగ బాధ తోడ అగని దు ఖాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి మొదటి తలుపు కిమడంగ నొకవైపు
ఉనికి చేస కిటికి ఉండె నేని
కంటిరోగ బాధ లింటిలో ఉండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి తలుపు ముందు ఒంటరి వృక్షమ్ము
ఉంటె తప్ప కుండ యింటిలోన
కనిన వారికుండు కష్టాలు అ యింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లెక్క బట్టి యింట ఒక్కొక్క తలుపుకు
రెండుగ కిటికీలు ఉండ వలయు
లేని యెడల యింట లేని పోని రుజలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి కెదుట గోడ ఉంటె అ యింటిలో
దొడ్డ పనుల కెల్ల అడ్డముండు
సిరుల రాక లేక చిన్నబోవును యిల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి ముందు తలుపు

పారు వరుస దప్పి కూరిన కిటికీలు
ఇంట అమరి వున్న యింటి పంట
నష్టపోయి మిగుల కష్టాల పాలౌను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి తలుపు ముందు ఇంకొక్క యిల్లున్న
ముందరున్న యిల్లు పొందు పేరు
వెనుక నున్న యిల్లు వెనుకనే పడిపోవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి తలుపు ముందు యిరుకుగా వుండిన
ఇంటి లోని పనులు మంట గలియు
కోరి యింటిలోన కొట్లాట లుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి తలుపు ముందు ఇంకింత స్థలమైన
ఉండకున్నయిల్లు ఉండి పోవు
ఎదుగు బొదుగు లేక ఎట్టి సంపదలేక
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి తలుపు ముందు ఇల్లు కూలిన గోడ
లున్న యెడల యిల్లు వన్నె తగ్గి
ఇంట చింత లెపుడు వెంటాడు చుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

విభజన గదులు

ఇంటిలోనె వేరె ఇంకొక్క గది కట్ట
తెలియ వలెను విదులు తేటగాను
దిక్కు లక్షణాల చక్కగా పాటించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దిక్కుయింట నేర్పుగా ఆగ్నేయ
వైపు గదిని కట్టు వైనమొప్ప
ఇవ్వ గలదు యింటి కీశాన్య నడకను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంగితమ్ము లేక ఈశాన్యమందున
గదిని కట్ట యింట మొదలు బెట్టు
ఆగడాలు తూర్పు ఆగ్నేయ నడకలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి కిచ్చు శుభము ఈశాన్య నడకలు
ముప్పు దెచ్చు అగ్గి మూల నడక
నడక విధము తెలియ నాణ్యమగు బతుకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము సింహద్వారమ్ము గల యింట
నియమ రీతి గదిని నిఋతి నుంచ
అబ్బు దక్షిణాన ఆగ్నేయ నడకలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

విభజన గదులు

దక్షిణమ్ము సింహద్వారమ్ము గలయింట
అబ్బవలయు నడక అగ్గిమూల
అట్టిమూల నడక అరయంగ వేడుక
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన సింహద్వారమ్ము గలయింట
గదిని అగ్గిమూల కడితి వేని
నైరృతి నడకుండు నైజమ్ముగా యింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన సింహద్వారమ్ము గలయింట
నిఋుతి నడక చేటు నింప గలదు
పడతి యింటిలోన పడుచుండు కష్టాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తలప పశ్చిమాన తలవాకిలున్నట్టి
ఇంట నిఋుతి రూము యివ్వగలదు
వాస్తు రీత్య యింట వాయవ్య నడకలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తలప పశ్చిమాన తలవాకిలింటిలో
వాయు దిక్కు నడక వన్నెదెచ్చు
ఇంటి వారికెల్ల ఇబ్బంది తొలగించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

విభజన గదులు

తలపు పశ్చిమాన తలవాకిలున్నట్టి
ఇంట నిఋతి నడక మంట గలుపు
ఆర్థికమ్ము మరియు ఆరోగ్య భాగ్యమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తనర ఉత్తరాన తలవాకిలున్నట్టి
ఇంట వాయు దిశన ఇమిడిన గది
ఉంచగలదు నడక ఉత్తరీశాన్యాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము యింట ఉత్తరీశాన్యపు
నడక వున్న యింట నయముగాను
అతివ కుండు మిగుల ఆర్థికారోగ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తనర ఉత్తరాన తల వాకిలింటిలో
ఈశు దిశన రూము యివ్వగలదు
రట్టు నడక ఉత్తరమ్ము వాయవ్యాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తనర ఉత్తరాన తలవాకిలింటిలో
ఉత్తరాన వాయు పెత్తనమ్ము
జరుపు నడక యింట జగడాలు పుట్టించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

విభజన గదులు

ఇల్లు కట్టు నపుడు ఈశాన్య దిక్కులో
గదిని కట్టకుండ వదలవలెను
తెరపి చేసి ఎండ తెప్పించు కోయింట
వాస్తు నమ్మగాదు వాస్తవమ్ము

నైజగుణము తెలిసి నైరృతి దిక్కులో
ఖాళీ వుంచ ఇల్లు ఖాళీ యగును
పల్లముంచ చేటు కొల్లగా జరుగును
వాస్తు నమ్మగాదు వాస్తవమ్ము

నైజ తత్వమెరిగి నైరృతి దిశలోన
గదిని కట్టు ఖాళీ వదలకుండ
ఇంటి నేలకన్న ఎత్తుగా కట్టాలి
వాస్తు నమ్మగాదు వాస్తవమ్ము

నైజ గుణము తెలిసి నైరృతి గదిలోన
ద్వారముంచ వద్దు దక్షిణాన
పనికిరాదు తలుపు పశ్చిమ దిశలోన
వాస్తు నమ్మగాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాల కూర్పుగా ద్వారాలు
నిఋతి గదికి వుంచు నిబ్బరముగ
కీడు తేవు గనుక కిటికీలు ఉంచుకో
వాస్తు నమ్మగాదు వాస్తవమ్ము

అద్దెయిండ్లు

ఇంటి ముఖము తూర్పు ఇల్లున్న యజమా
ఉత్తరమ్ములోన ఉనికి చేయ
తగును అద్దెకివ్వ తక్కిన యిల్లంత
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన తలుపు ఉన్నట్టి యింటిలో
తనర తూర్పులోన తాను వుండి
తగును అద్దెకివ్వ తక్కిన యిల్లంత
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన తలుపు పట్టిన యింటిలో
ఉత్తరాన గదులు ఉంచుకొనుచు
అద్దెకివ్వ వచ్చు అవితప్ప యిల్లంత
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన యింటి తలుపున్న యజమాని
తాను తూర్పు దిక్కు తరలిపోయి
తగును అద్దెకివ్వ తక్కిన యిల్లంత
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అద్దె కోసమంటు అమరిన యింటిని
చీల్చరాదు దాని చెరుపు గల్గు
వైపు లెటిగి యిల్లు వైనంబుగా కట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరుగులు

తూర్పులోన అరుగు నేర్పుగా కట్టాలి
మెట్లు చేసి దాని కట్టబోకు
ఎత్తు చేసి కడితె ఎక్కువౌ చిక్కులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటినేల కన్న ఇసుమంత తగ్గులో
అరుగు తూర్పులోన అమరి వుంటె
ఇంటి లోన శుభము వెంటనే వచ్చును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన అరుగు ఎత్తులో వుంచితే
మితము మించి ఖర్చు మీద పడును
తీరని ఋణ బాధ తీరికే దొరకదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి లెవెలు కన్న ఇంకింత ఎత్తులో
అరుగు పశ్చిమాన అమరి వుంటె
పేరు తెచ్చి పెట్టు పెంచు సౌభాగ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన అరుగు తగుఎత్తుగా నుంచు
చేత డబ్బు మిగులు చెడ్డగాదు
అరుగు పల్లమైన అధికమ్ము ఖర్చులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరుగులు

కట్ట వచ్చు అరుగు మిట్ట నైరృతి లోన
ఇంటి నేల కన్న ఎత్తు చేసి
ఆర్థికంగ యింట అభివృద్ధి కల్గను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరుగు లెపుడు గాని ఆగ్నేయదిక్కులో
తగ్గు జాగ లోన ఒగ్గరాదు
నలత తోడ ఒళ్లు కలత చెందును ఇల్లు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము లోన పరగ అరుగు వేయ
పల్లమున్న స్థలము పనికి రాదు
అరుగు వేయ సిరులు పరుగులు తీయున
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరుగు ఉత్తరాన అమరించ వలెనన్న
ఇంట నేలకన్న ఇంకవలెను
చేతినిండ డబ్బు చేరవచ్చును పేరు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరుగు సరిగ వున్న మెరుగుగా మారున
సరిగ లేని అరుగు తరుగులగును
అరుగు లందు వున్న తిరుగులు తెలుసుక
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాలు వసారాలు

వంచి వున్న తూర్పు వాలు వసారాలు
ఇంటి పెద్ద కెపుడు యివ్వగలవు
గేహ మందు దేహమందు బలము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన వున్న పందిళ్ల పాకలు
ఇంటినేల కన్న ఎత్తు గుంచు
పల్ల ముంచ సిరుల గొల్లెమ్ముగా మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ములోన వాలు వసారాలు
ఉంచవద్దు ఏవి దించవద్దు
ఉంచ పురుషు కెపుడు పంచురా రోగాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కట్ట బోకు పాక కట్టడా లేవియు
తూర్పు ఉత్తరాలు తొక్కునట్లు
వంశ నాశనమ్ము వచ్చు దరిద్రమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు ననుసరించి వాయవ్య దిశలోన
పెట్ట వచ్చు పసుల కొట్ట మొకటి
కొట్టముత్తరమ్ము ముట్ట కుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాలు వసారాలు

పసుల కొట్ట మేయ పశ్చిమ వాయవ్య
గోడ హద్దు చేస వాడవచ్చు
పసులు యింట ఎదుగు పాడి పంటలుఒదుగు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మేలు చేయలేవు వాలు వసారాలు
దించు నెడల నిఋతి దిక్కులోన
తూర్పు ఉత్తరాన తూగించు సంపద
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు దప్పనట్లు వాలు వసారాలు
దక్షిణమ్ము యింట దక్షిణాన
వేయ యింటి పడతి విధవగా మారును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన బయలు పరగ బావియు కూడ
వరుస దక్షిణాన వాలుకప్పు
ఇంట గొప్పరోగ మింటి పెద్దకు వచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు ఒప్ప నట్లు వాలువరండాలు
దించ వచ్చు తగ్గ దిక్కులందు
ఎత్తు దిక్కులందు ఎత్తంగ రాదయా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పడక గదులు

పడక గదుల కెపుడు పాటించి నైరృతి
దిక్కులోనె సరిగ పక్క వేయి
కష్ట పడక నిద్ర యిష్టమ్ముగా వచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము లోన పట్టె మంచముపైన
పడక వేయి బతుకు నడకమారు
ఇంట శుభములన్ని జంటగా చేరును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము దిక్కు తల చేసి పండుకో
ఒళ్ల సుఖము తోడ ఒప్పగలదు
దక్షిణాన నిద్ర లక్షణమ్ముగ బట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అచ్చిరాదు పడక ఆగ్నేయ గదిలోన
తూర్పు రూములోన తూగరాదు
ఇష్ట పడదు నిద్ర ఈశాన్య గదిలోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము వైపు ఉంచకు తలగడ
పడక లోన నిద్ర పట్ట బోదు
నిద్ర లేక పోతె నీల్గు ఆరోగ్యము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మెట్లు

ఎడమ నుండి కుడికి ఏదిక్కు నుండైన
పెట్టు కొనగ వచ్చు మెట్టు లెపుడు
అనుచు తెల్పినారు ఆనాడు పెద్దలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి వెనుకనుండి ఏదిక్కు కైనను
మెట్టు పెట్టరాదు పట్టు దప్ప
పక్క భాగమందు పదిలమ్ముగా పెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దిక్కు కెపుడు తొలుదల్త ఎక్కకు
పశ్చిమమ్ము నుండి పైకి ఎక్కు
ఎత్తు తగ్గు లెఱిగి ఏర్పాటు చేసికో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ము తోడ దక్షిణపు దిక్కుకు
ఉత్తరాన పాద మెత్తవలెను
దక్షిణాని కెపుడు తల పెట్టి దిగబోకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇష్ట మొచ్చి నట్లు ఈశాన్యదిక్కులో
ఎట్టి మెట్లు గాని పెట్ట వద్దు
ఉచ్చ నీచ మెఱిగి ఉంచుకో మిగతలో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పొయ్యి

అగ్గి యింటిలోన ఆగ్నేయదిక్కులో
పుట్ట వలెను పొయ్యి పెట్ట వలెను
వంట కట్టి మంట వంట బట్టును యింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పొయ్యి యింటి లోన వెయ్యాల్సి వస్తేను
గూడు చేయరాదు గోడలోన
అరుగు కట్టి పైన అమరించుకోవాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అరుగు కట్టవలెను ఆనించి గోడకు
అరుగు కింద ఖాళి అమరునట్లు
గోడలాగ కాక గూడుగ వుంచాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దిశకు ముఖము తోడి జోడుగజేస
వంట చేయవలెను యింట నెపుడు
పరగ పొయ్యి ముఖము పడమర కుండాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు గోడ తగిలి నేర్పుగా అరుగును
కట్టి పైన పొయ్యి పెట్టవలెను
అరుగు పైన వంట అమరించుకోయింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పొయ్యి

తూర్పు దిక్కు యింట నేర్పుగా ఆగ్నేయ
మూలలోన పొయ్యి కాల కున్న
వెయ్య వచ్చు యింట పొయ్యి నైరృతిలోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇష్ట మొచ్చినట్లు ఈశాన్యమందున
పొయ్యి పెట్టి వంట చెయ్యబోకు
కట్టె కాలునట్లు కనకమ్ము కాలురా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన ద్వార మున్నట్టి యింటిలో
అగ్గి మూల వంట అమరకుంటె
దక్షిణాన పొయ్యి లక్షణమ్ముగ వెయ్యి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తలప పశ్చిమమ్ము తలవాకిలింటిలో
అగ్గిమూల వంట అబ్బకున్న
తూర్పు జాగలోన నేర్పుగా పెట్టుకో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన సింహద్వారమ్ము గలయింట
అగ్గి దిశన వంట అబ్బకున్న
వంట చేయవచ్చు వాయవ్యగదిలోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

బావి

తూర్పు దిక్కులోన తూర్పు ఈశాన్యాన
బావి తవ్వవలెను బాధ పడవు
ఇంటి ఈశుమూల అంట కుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి బావి కొరకు ఈశాన్యమందున
తవ్వలేకపోతె నొవ్వబోకు
తూర్పు లోన బావి నేర్పుగా తవ్వుకో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు లోన బావి కూర్పు కాలేకున్న
ఉత్తరాన బావి ఉంచ వచ్చు
ఉత్తరమ్ము తూర్పు ఉత్తమ దిక్కులు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ములోన ఉత్తరీశాన్యాన
బావితవ్వవచ్చు బాగుగాను
ఇంటి ఈశుమూల అంటకుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి ఈశుమూల అంటునట్లుగ గాని
బావి తవ్వబోకు బాగుపడవు
ప్రహరిమూలకూడ పట్టకుండగజూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

బావి

ఇంటి ఈశు మూల అంటు నట్లుగ తాడు
ప్రహరి మూల వరకు పట్టి లాగు
తాడు లైను బావి తాకకుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పొలములోన బావి బోరింగులకుగాని
ఈశు మూల తావు యిమడకుంటె
తీయవచ్చు బావి వాయవ్య దిశలోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

బావిషెడ్డు కెపుడు బాగు నిఋతి మూల
కట్ట వలయు షెడ్డు మిట్ట చేసి
షెడ్డు ఈశుమూల చేరకూడదు బావి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గోడ నంటి బావి తవ్వగరాదు
బావి గోడ మూల పడగ రాదు
మూల లేవిగాని ముట్టకుండగ జూడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన బావి పట్టించు రోగాలు
రొక్క మేమి యింట దక్కనీదు
ఇంట పురుషులెల్ల ఇక్కట్లు పడుదురు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

బావి

కూర్చు లేక యింటి తూర్పు ఆగ్నేయాన
బావి వున్న రోగ బాధలుండు
దొంగ బెడద అగ్గి బెంగలుండును యింట
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

లక్షణమ్ము తప్పి దక్షిణాగ్నేయాన
బావి వున్న యింట భామ కుండు
అగ్ని చోర రోగ ఆర్థిక బాధలు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

దారి తప్పి బావి దక్షిణ నిఋుతిలో
ఉన్న యింట స్త్రీల వన్నె తరుగు
తిప్పలుండు యింట తీరని ఋణబాధ
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము లోన ఉత్తర వాయవ్య
దిక్కు బావి స్త్రీల చిక్కు చెట్టు
ఇంటి స్త్రీలు చూడ ఇంటిలో వుండరు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

పశ్చిమాన నెపుడు పట్టింపులేకుండ
నుయ్యి తవ్వబోకు గొయ్యి తీసి
పశ్చిమాన బావి వృశ్చికమ్ముగ నుండు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

బావి

నుయ్యి కావలంటె నూరు ఆరైనను
దక్షిణాన ఎపుడు తవ్వబోకు
చేత డబ్బు నాస్తి చెడ్డ చావులు జాస్తి
వాస్తు నమ్ము గాదు వాస్తవమ్ము

ఆత్ర పడుతు మొదట ఆగ్నేయమందున
బావి తవ్వబోకు బాగు పడవు
తల్లి పిల్ల లింట అల్లాడి పోదురు
వాస్తు నమ్ము గాదు వాస్తవమ్ము

ఇంటి కాను కొంటు ఈశాన్యమున బావి
తవ్వబోకు చేటు తగులు నీకు
మూల చూడ వలయు మొత్తమ్ము చోటులో
వాస్తు నమ్ము గాదు వాస్తవమ్ము

వాలు పల్ల మున్న వాయవ్య దిశలోన
నూతులున్న మరియు గోతులున్న
వ్యాధి తగవు కోర్టు వ్యాజ్యాలు కల్గును
వాస్తు నమ్ము గాదు వాస్తవమ్ము

నైజ గుణము తెలిసి నైరృతి దిక్కులో
బావి తవ్వబోకు లేవలేవు
గుంత తీస్తె నిన్ను గుంతలో పెట్టును
వాస్తు నమ్ము గాదు వాస్తవమ్ము

స్నానం గదులు

ఇంటి లోన స్నాన మిష్టమ్ముగా చేయ
తూర్పు గదిని లేక మార్పు చేసి
ఉత్తరమ్ముగదిని ఉపయోగముంచుకో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట పడక గదికి వెంట అనుకొనిన
స్నాన గదిని ఉత్తరాన గాని
తూర్పు లోన గాని ఏర్పాటు చేసికో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ద్వార మింట కూర్పుగా స్నానమ్ము
చేయ గదిని తూర్పు జాగ లోన
కట్టవలెను యింటి చుట్టుగోడకు మధ్య
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ద్వార మింట కూర్పుగా పశ్చిమ
స్థలము ఉత్తరాన స్నాన మాడ
స్నాన గదిని కట్టు స్థానబలము పుట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన సింహ ద్వారమ్ము గల యింటి
బయలు ఉత్తరాన వాయుదిశన
స్నాన గదిని కట్టు స్థానమ్ము సరిపోవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

స్నానం గదులు

పరగ పశ్చిమాన ద్వారమ్ము గలయింట
స్నాన గదిని ఉత్తరాన నున్న
ఖాళి జాగలోన కట్ట వచ్చును బాగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము దిక్కు ఉండు ద్వారము యింట
స్నాన గదిన వుంచ స్థాన మెపుడు
కూర్పు గాను వుండు తూర్పు ఆగ్నేయాన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

చుట్టునున్న గోడ కట్టుకొన్న స్నాన
గదికి మధ్యనున్న ఖాళి జాగ
ఎక్కువగను వుంచు ఏర్పాటు చేయాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

స్నాన మాచరింప స్థానమ్ము యింటిలో
ఉంచ వలెను తూర్పు ఉత్తరాల
కడమ చోటులన్ని కనిపెట్టి వాడుకో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పెట్ట వచ్చు నీటి తొట్టి నైరృతిలోన
దిమ్మె లుంచి దాని దిట్టపరచు
వట్టి శ్లాబుపైన తొట్టె పెట్టగరాదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూములు

ఇంటి లోని నీరు ఇచ్చగా బయటకు
తూర్పు నుండి పోవ కూర్పవలయు
పేరు సిరులవెంట పేరు కొనును యింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూము వుండెనేని తూర్పు ఈశాన్యాన
శుభము కల్గు యింట సుఖము లుండు
సుఖము నిచ్చు నట్టి సూత్రమ్ము పాటించు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంట వాడు నీరు ఈశాన్యదిశనుండి
బయట కెపుడు విధిగ పారవలయు
సంతరించు యింట సంతాన భాగ్యమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉదక మింటి నుండి ఉత్తరీశాన్యాన
బయట పోవు యిల్లు బాగు పడును
దనము కూడు యింట దారిద్ర్యముండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరమ్ము దిశన ఉదకమ్ము బయటకు
ఇంటినుండి పోవ ఇష్టపడిన
ఇంట సుఖము కల్గు ఇంటిల్లి పాదికి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూములు

ఉబుకు నేని నీరు ఉత్తర వాయవ్య
మూలనుండి యింట ముప్పదెచ్చు
జలము కట్టి తూము జగడాలతో సాము
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

వాస్తు తప్పి నీరు వాయవ్య దిశనుండి
బయటపోవ యిల్లు బాగు పడదు
చేత డబ్బు పోవు చెడ్డతావుగ మారు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

పరగ యింట నీరు పశ్చిమ వాయవ్య
దిశన బయట పోవ దిగులు లేదు
అట్టి నీటి తూము ఆపదలను తోము
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

పార రాదు నీరు పశ్చిమ దిశనుండి
బయట పోవ శత్రుభయము కల్గు
భయము తోటి బతుకు భారమ్ముగామారు
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

పరుగు తోడ నీరు పశ్చిమ నైరృతి
దిక్కు నుండి పోవ దీటు గాదు
పేరురాదు యింటి పెద్ద కెన్నటికిని
వాస్తు వమ్ము గాదు వాస్తవమ్ము

తూములు

నైఋ మెరుగకుండ నైర్భతి దిశనుండి
నీరు తూము గుండ పారెనేని
పరగ కల్గుచుండు ప్రాణంబునకు ముప్పు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ము తప్ప దక్షిణ నైర్భతి
తూము కలిగి నేని తుట్టుపెట్టు
ఆడవారి కింట ఆరోగ్యముండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ము లేక దక్షిణమ్ము లోని
తూములోన నీరు దూరు నేని
ఇంటి లోన తగవు లంటుకొనియుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దారి తప్పి నీరు దక్షిణాగ్నేయాన
ముంచుకొని అగ్ని మూల నుండి
పారనేని యింట తీరని దు ఖాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూము నుండి నీరు తూర్పు ఆగ్నేయాన
చేర రాదు యింట పారరాదు
తల్లి పిల్లలంత తల్లడిలుదు రింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మరుగు దొడ్లు

ఇష్టమొచ్చినట్లు ఈశాన్య దిక్కులో
పాయిఖాన దొడ్లు పరగరాదు
పెడితివేని కలుగు విడువని రోగాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మరుగు దొడ్లకెపుడు మెరుగు నైర్రృతియంటు
ఒప్పి పూర్వులపుడు చెప్పినారు
గొయ్యి లేక దొడ్లు వెయ్యవచ్చును నేడు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అబ్బు మరుగు దొడ్డి ఆగ్నేయమందున
వెయ్యవచ్చు గొయ్యి తియ్యకుండ
తూము గుంత పెట్టు తూరుపు దిక్కులో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పరగ పశ్చిమాన పాయిఖానా కట్టు
గొయ్యిగాని గుంత తియ్యకుండ
ఉంచవలెను గుంత ఉత్తర దిశలోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మరుగు దొడ్లకెపుడు మంచి స్థలము చూడ
నైరృతి దిశ దక్షిణాల మధ్య
ఉంచు మరుగుదొడ్డి పెంచు ఆరోగ్యాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

మరుగు దొడ్లు

పనికి వచ్చునెపుడు పశ్చిమవాయవ్య
దిశల మధ్యజాగ కుశలమొప్ప
మరుగు దొడ్డి కట్ట మంచియే జరుగును
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

ఉంచవద్దు ఇంటి ఉత్తర వాయవ్య
మధ్య స్థలములోన మరుగు దొడ్డి
వెంట నుండగలవు విడువనిరోగాలు
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

కూర్చు చేయరాదు తూర్పు ఆగ్నేయాల
మధ్య జాగలోన మరుగు దొడ్డి
సంభవించు యింట సంతాన నష్టము
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

మార్చు చేయకుండ తూర్పు ఈశాన్య
మధ్య స్థలములోన మరుగుదొడ్డి
కట్టబోతెయింట కష్టాలు తప్పవు
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

ఉంచబోకు యింటి ఉత్తర ఈ శాన్య
మధ్య స్థలములోన మరుగుదొడ్డి
చేతిలోని డబ్బు చెప్పకుండగపోవు
వాస్తు నమ్ముగాదు వాస్తవమ్ము

చెట్లు మొక్కలు

తూర్పు ఉత్తరాలు తూగు దిక్కులు గావు
పెద్ద చెట్ల నెపుడు పెట్ట వద్దు
ఉత్తరమ్ము తూర్పు ఉత్తగా ఉంచుకో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రక్క నిఋతి మూల పశ్చిమ దిశలోన
పెద్ద చెట్లు అచట పెంచవచ్చు
మూల ఉత్తరాన పూల మొక్కలు పెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

లక్షణమ్ముగాను దక్షిణగ్నేయపు
దిక్కునుండి నిఋతి దిక్కువరకు
వేపలాంటి చెట్లు వేసికోవచ్చును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ములోన దక్షిణ నైరృతి
మూలనుండి అగ్గి మూల వరకు
చెట్లు పెంచవచ్చు చేటేమి వుండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ములోన పశ్చిమనైరృతి
మూలనుండి అగ్గి మూలవరకు
చెట్లు పెంచవచ్చు చెరుపేమి వుండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రాళ్లగుట్టలు

పేర్చు తూర్పు దిక్కు పేరు ప్రఖ్యాతులు
మట్టి దిబ్బ రాళ్ల గుట్ట లేవి
పెట్ట వద్దు కీర్తి కొట్టుక పోవును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన పెంట చెత్తకుప్పలు గాని
రాయి రప్పగాని రాశి పేస్తె
సిరులు యింట నుండి మరలిపోవుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ములోన పట్టింపులేకుండ
పెంట కుప్పలన్ని పెట్టవచ్చు
పెట్టి చూడు సిరుల పుట్టగా మారును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి స్థలములోన ఈశాన్య మందున
పెంట కుప్పలేవి పెట్ట బోకు
పెట్టగానె యింట పుట్టురా రోగాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణమ్ము దిక్కు లక్షణమ్ముగ నుండు
పేడ కుప్పలెన్నొ పెట్టగానె
రాళ్ల గుట్టలుంచు రక్షణమ్ముగ నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

రోడ్డు నడకలు

ఇంటి బయటనుండి ఇటుఅటు కాకుండ
తూర్పు దిశకు పోవు త్రోవమేలు
పెంపు చేయు కీర్తి తెంపు లేకుండగ
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

బయట కింటి నుండి బయలు దేరిన రోడ్డు
ఉత్తరమ్ము దిశకు ఉపకరిస్తె
ఇంటి లోన సిరులు అంటిపెట్టుక ఉండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి నుండి రోడ్డు ఈశాన్య దిక్కుకు
నడక నిస్తె బతుకు నడక మారు
కీర్తి సిరులు ఇంట పూర్తిగా వుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ మెరుగకుండ నైరృతి దిక్కుకు
ఇంటి నుండి నడక ఇమడరాదు
ఇముడుకొన్న యింట ఇడుములు తప్పవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి వక్ర తలను ఇష్టమొచ్చిన రీతి
సక్రమమ్ము చేయ సాధ్యమగును
స్థలము లోని తప్ప సవరింప సాధ్యమా
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గోడ

ప్రహరిగోడగాను బరగి ప్రాకారము
ఇంటి వాస్తులోన యిమిడి పోయె
అఖిల వాస్తుకంత ఆలయమ్మే పొంత
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

చుట్టు గోడ నెపుడు మొట్టమొదట కట్టు
కట్టు నపుడు పుట్టు కట్టుబాటు
కట్టు బాటు ఎపుడు గిట్టు బాటుగ నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు ఉత్తరాల చుట్టు గోడలపైన
కట్టడాలు యేవి కట్టబోకు
మూత పడిన దిశలు ముప్పతిప్పలు పెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు దిక్కు యింటి తోరణమునకన్న
ఇంటి చుట్టు గోడ ఎత్తు చేసి
కట్ట బడితె కీర్తి కొట్టబడును పూర్తి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తూర్పు చుట్టు గోడ నేర్పుగా కట్టాలి
పశ్చిమమ్ము కన్న పల్లముంచు
పుత్ర పౌత్ర వృద్ధి పూర్ణమ్ముగానుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గోడ

పశ్చిమాన వున్న ప్రహరి ఎత్తుకొలత
దక్షిణాన కూడ తనర వలయు
కొలత సమము చేయ కోరికా లేడెరు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి ఎత్తు కొలత పశ్చిమ దిక్కులో
దక్షిణమ్ము కన్న దండిగుంటె
మితము మించి ఖర్చు మీదపడుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము !

పరగ పశ్చిమాన ప్రహరి కొలత కన్న
ఎత్తు దక్షిణాన ఎక్కువైతె
సిరులు ఇంటిలోన స్థిరముగానుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన నున్న ప్రహరి ఎత్తు కొలత
దక్షిణమ్ము కన్న తక్కువైతె
ధనము ధాన్య మింట దండిగావుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పరగ తూర్పు నున్న ప్రహరి ఎత్తు కొలత
పశ్చిమాన వున్న ప్రహరి కన్న
తక్కువైన యింట ఎక్కువౌ సంతతి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గోడ

తూర్పు ప్రహరి ఎత్తు కూర్పుగా లేకుండ
పశ్చిమాన వున్న ప్రహరి కన్న
ఎత్తు వున్న సంతు ఎదుగుబాటుండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉత్తరాన ప్రహరి ఎత్తు కొలత చూడ
దక్షిణాన కన్న తగ్గి వుంటె
ధనము దాన్య మింట ఘనముగా వుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన ప్రహరి లక్షణమ్ముగ తూర్పు
ఉత్తరాల కంటె ఎత్తుగుంటె
సంతు సరుల కింట అంతమ్ము ఉండదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి దక్షిణాన పరగి ఉండెడి తూర్పు
ఉత్తరాల కన్న ఎత్తు లేక
తగ్గ గున్న యెడల తగ్గ సంపదయింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గోడ ఎత్తు పశ్చిమాన తూర్పు
ఉత్తరాల కన్న ఎత్తు లేక
పరగివున్న యెడల తరుగు సరులు యింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గేటు

ఇంటు తలుపు కన్న ఇంటిప్రహరిగేటు
కొలత తగ్గగుంటె నలతలుండు
మిన్నగున్న సరుల వన్నెలుండును యింట
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి మొదటి తలుపు ఇంటి ప్రహరి గేటు
కొలత లెపుడు సమము కొలుప రాదు
సంకటింట లేక సంకటా లుండును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి సంగద్వార మింపుగా తూర్పున
పరగ ఉత్తరాన ప్రహరి గేటు
సంతరించు యింట సంతాన భాగ్యమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి సంహ ద్వార మింపుగా పడమర
పరగ దక్షిణాన ప్రహరి గేటు
సంభవింప జేయు సంతాన సౌఖ్యమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి ప్రహరిగేటు ఇంపుగా తూర్పున
తనర ఇంటి తలుపు దక్షిణాన
సంగ్ర హించు యింట సంతాన సంపత్తు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ప్రహరి గేటు

ఇంటి ఉత్తరాన ఇంపుగా ద్వారమ్ము
పరగ పశ్చిమాన ప్రహరి గేటు
సంఘటించు యింట సకలమ్ము విభవమ్ము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి సింహ ద్వార మింపుగా పడమర
పరగ వుత్తరాన ప్రహరి గేటు
బందు చేయు యింట బందు మిత్రుల రాక
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఉనికి ప్రహరి గేటు ఉత్తర దిక్కున
పరగ తూర్పు దిక్కు ప్రహరి గేటు
ఉన్న యింట సిరులు సన్నగైపోవును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి సింహద్వార మింపుగా తూర్పున
పరగ దక్షిణాన ప్రహరి గేటు
ఇంటి పెద్ద నడత మంటలో కలియును
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన యింటి ద్వారమ్ము ఉండంగ
పరగ పశ్చిమాన ప్రహరి గేటు
ఉన్న యింటిలోన మిన్నగా రోగాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వివిధ విషయాలు

ఇద్దరు యజమాను లిరువులు ఒకచోట
వరుస రెండు యిండ్లు వలయు నంటి
మొదటి ఇంటి ముందు తుదలోను కట్టొచ్చు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కట్టబడిన ఇంటి కమరిన ఎత్తులో
సగము కొలతగల్గు స్థలము విడిచి
రెండు నెరిగి కట్టు రెండవ ఇంటిని
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు ఒప్పనట్లు వనరుగా ఒక సారి
కట్టి కాపురమ్ము పెట్టినట్టి
ఇంటినెపుడు మరల ఇట్టట్టు పెంచకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటిమధ్య మ్మనింటి జాగానంత
ఇంటి గర్భమంచు ఇంగితమ్ము
నిర్ణయించు కొలత నిర్దుష్టముగలదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

జనులపనులకెల్ల జననమీశాన్యమ్ము
చక్కనుండ పనులు చక్కబడును
నిఋతి చెడిన యింట నిర్భాగ్యులౌదురు
వాస్తు వమ్ముగాదు వస్తవమ్ము

వివిధ విషయాలు

ఇంట వాడు నీరు మింటకురియు నీరు
తూర్పు దిక్కు నుండు తూము నుండి
వేగ పోవ యింట రోగాలు ఉండవు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమాన యింట పరుగులెత్తెడి నీరు
పశ్చిమమ్ము నుండి పార రాదు
పారె నేని కల్లు తీరని రోగాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

దక్షిణాన యింట తానాడు కొను నీరు
వేగ ఉత్తరాన యేగ వలయు
స్త్రీల కెపుడు నుండు సిరి సంపదల తోడు
వాస్తు వమ్ముగా దు వాస్తవమ్ము

అంట్లు తోము నీరు ఆగ్నేయ దిక్కులో
బయట పోవ పనులు భంగ పడును
గోట పోవు ఎనికి గొడ్డండ్లు కావాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తులసి కుండి యింట తూర్పు దిక్కున గాని
ఉత్త రాన గాని ఉంచరాదు
ఇంపతమ్ముగాదు ఈశాన్యమూలలో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వివిధ వి

పశ్చిమమ్ము లోన ప
దిక్కునుండి వాయు
తులసి కోట యింట వై
వాస్తు వమ్ముగాదు వా

ఇంటి నేల కన్న ఇంకి
అగ్నిమూల యందు అ
తులసు కోట పెట్టు తో
వాస్తు వమ్ముగాదు వా

ఉత్తరమ్ము గాక ఉత్తర
స్థలములోన తులస స
పల్లమందు అరుగు పై
వాస్తు వమ్ముగాదు వా

పరగ తులస కుండి ప
ఉంచ వచ్చు శుభము ల
రక్షణమ్ము నిచ్చు దక్షిణ
వాస్తు వమ్ముగాదు వాస్త

రోళ్లు రుబ్బు మిషను రో
బరువు లన్ని కూడ పశ్చిమ
నిఋతి దక్షిణాన నిబ్బర
వాస్తు వమ్ముగాదు వాస్త

వివిధ విషయాలు

ఇష్టదైవ పూజ ఈశాన్య గదిలోని
గోడ లోన చిన్న గూడు చేసి
అందు లోన పటము లమరించి చేసికో
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి వేల్పు కొరకు ఈశాన్య గది లోన
కట్టరాదు అరుగు కట్టడాలు
బరువు లుంచ బతుకు భారమ్ముగా మారు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కుడితి తొట్ల నెపుడు కోల నైరృతి మూల
అగ్గి వాయు మూల లందు పెట్టు
తూర్పు ఉత్తరాల తొట్లు తాకగరాదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

నైజ తత్వ మెఱిగి నైరృతి మూలలో
వాస్తు రీత్య బీరువాల నెపుడు
ఉంచ వలెను యింట ఉత్తరాభిముఖము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వంట రూములోన వసతి మీరగా నీళ్ల
కుండ ఈశమూల ఉండ కుండ
తూర్పు ఉత్తరాలు తాకకుండగబెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వివిధ విషయాలు

ఇంటి నీళ్ల బాన ఈశాన్య దిక్కున
దిమ్మ లుంచకుండ తీర్చ వచ్చు
దిమ్మె పైన పెట్టు దిక్కు నైరృతిలోన
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

కిటుకు తెలియకుండ కిటికీలు నైరృతి
దిక్కులోన యింట తీర్చవద్దు
ఇమడగ కిటికీలు ఈశాన్యమందుంచు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తిన్న గిన్నె నీళ్లు తిన్నగా తూర్పుకు
పారి ఈశు మూల చేర వలెను
కడమ దిక్కులందు కడతేరనియకు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పరగ అటక లింట పశ్చిమమ్మునగాని
దక్షిణాన గాని తనర వలెను
తూర్పు ఉత్తరాల కూర్పు చేయగరాదు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఇంటి లోని కసువు ఈశాన్య మూలకు
ఊడ్చి పిదప చేర్చి ఉంచరాదు
ఎప్పడూడ్చు కసువు అప్పడే ఎత్తాలి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వివిధ విషయాలు

తిన్న గిన్నె నీళ్లు తిన్నగా తూర్పుకు
పారబోసతేను పారు సిరులు
పశ్చిమాన కూడ పారబోయగ వచ్చు
వాస్తు ఏమ్ముగాదు వాస్తవమ్ము

తిన్న తట్ట నీళ్లు తిన్నగా బైటకు
తనర తగ్గుమూల తట్టు చల్లు
కలిమి యింటిలోన చెలిమి చేయుచు నుండు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

తిన్న గిన్నె నీళ్లు తిప్పలు పడకుండ
పరగ ఉత్తరాన పారబొయ్యి
ఉత్త చేతి తోడ ఉండనే ఉండవు
వాసు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎప్పటికిని యింట ఎంగిలన్నము నీరు
తనర వాయుదిక్కు దక్షిణమ్ము
అగ్గి దిశలవేయ అన్నియు అశుభాలు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ఎప్పటికి యింటి ఎంగిలన్నము నీళ్ల
పరగ నిఋతి దిక్కు పార నీకు
తెగులు యింటిలోన దిగులు మిగల బెట్టు
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు - మనదేశం

ఉత్తరాన మనకు మొత్తమ్ము కొండలు
దక్షిణాన నీరు తగిలి వుండె
మధ్యనున్న మనకు మంచెలా కల్గను
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

ముడుత పర్వతాల మడత లున్నందుకు
లోన చాలవరకు లోయ లుండె
లోయలున్న వలన లోటు కొద్దిగ తీరె
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

హిమపు కొండలుండె ఈశాన్యమందున
నిఋతి దిక్కులోన నీరువుండె
మధ్య నున్న మనము అద్వాన్న మైతిమి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

అమరి వుంటె నీరు ఆగ్నేయ మందున
వాయు దిశన వాస్తు వనరు దప్పె
మధ్య నున్న దారి మాయదారి ఎడారి
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

పశ్చిమమ్ము నుండి పరగ నదులు పారి
తూర్పు దిక్కు చేరె తుట్టతుదకు
వాలు నందు దిక్కె వాస్తు సౌభాగ్యము
వాస్తు వమ్ముగాదు వాస్తవమ్ము

వాస్తు యనగ వసుధ వస్తు ధర్మమ్ములు
ఉనికి కల్గి యుండు ఉర్విలోన
తేటపరచి మీకు తెలిపెడి శాస్త్రమ్ము
వాస్తు నమ్ముకాదు వాస్తవమ్ము

అట్టి దీని మీరు పట్టుగా చదివిన
కట్టు కొనెడి యింటి గుట్టు తెలియు
గుట్టు తెలిసికొనుచు కట్టాలి యింటిని
వాస్తు నమ్ముకాదు వాస్తవమ్ము

వాస్తు సరిగ వున్న వాసమ్ము యోగ్యమ్ము
వాస్తు తెలియ వలయు వాసమునకు
అందు కొరకు వాస్తు పొందుగా తెలిపెను
విధము తెలియ దీని చదువవలయు

ప్రచురణ

అల పబ్లికేషన్స్
మదనపల్లె - 517 325

రసవిహారి

వెల రు 40/